ప్రభాత
# సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 సోమవారం 29 సెప్టెంబర్ 2025 సంపుటి: 01, సంచిక : 79
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## అండమాన్‌లో ఆయిల్ ఇండియాకు జాక్‌పాట్

**న్యూఢిల్లీ:** అండమాన్ తీర ప్రాంత సముద్ర గర్భంలోనూ సహజ వాయువు (గ్యాస్) నిక్షేపాలు బయట పడుతున్నాయి. అండమాన్ దీవుల తూర్పు ప్రాంతంలో తీరానికి 17 కిలోమీటర్ల దూరంలో ఉన్న సముద్రంలో ప్రభుత్వ రంగ కంపెనీ ఆయిల్ ఇండియా లిమిటెడ్ (ఓఐఎల్)కి సహజ వాయువు నిక్షేపాల జాడ లభించింది. ఈ ప్రాంతంలో తవ్విన ఒక అన్వేషణాత్మక బావిలో 295 మీటర్ల లోతులో గ్యాస్ నిక్షేపాల జాడ లభించినట్టు ఓఐఎల్ వెల్లడించింది. అయితే ఈ బావి నుంచి రోజుకు ఎంత మొత్తంలో గ్యాస్ లభించే అవకాశం ఉందనే విషయంపై కంపెనీ ఇంకా ఒక అంచనాకు రాలేదు. నిర్ణీత 2,650 మీటర్లు తవ్వితే గానీ దీనిపై ఒక అంచనాకు రాలేమని అధికార వర్గాలు చెప్పాయి.

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

## మావోయిస్టులతో కాల్పుల విరమణ ప్రసక్తే లేదు



- మావోయిస్టుల కాల్పుల విరమణ ప్రతిపాదనను తిరస్కరిస్తున్నట్లు ప్రకటన
- ఆయుధాలు వదిలేసి లొంగిపోయేందుకు ముందుకు వస్తే స్వాగతిస్తాం
- భద్రతాదళాలు వారిపై ఒక్క బుల్లెట్ కూడా ప్రయోగించబోవని హామీ
- గందరగోళం సృష్టించేందుకే మావోయిస్టుల నుంచి ఇటీవల ఓ లేఖ బయటకు
- కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా

3



## ఆలమట్టి ఎత్తు పెంపును సీఎం అడ్డుకోరేం?

- రాష్ట్రంలో భాజపా, కాంగ్రెస్ జాయింట్ వెంచర్ ప్రభుత్వం
- అచ్చంపేట జనగర్జన సభలో కేటీఆర్‌జనగర్జన సభలో కాంగ్రెస్ బాకీ కార్డును చూపిస్తున్న కేటీఆర్

వివరాలు 2లో..

# చెరువులను చెరబడితే తాట తీస్తాం

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- హైడ్రాకు జైకొట్టిన భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్
- తక్కువ ధర అంటూ తటాకాల స్థలాలను కొని పేదలు మోసపోవద్దు: సీఎం రేవంత్‌రెడ్డి
- అంబర్‌పేట బతుకమ్మకుంట పునఃప్రారంభం
- 39 ఎస్టీపీల నిర్మాణానికి శంకుస్థాపన

హైదరాబాద్

రాష్ట్రంలో చెరువులను ఎవరు చెరబట్టినా తాట తీస్తామంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగానే భావితరాల కోసం, ప్రభుత్వ ఆస్తుల సంరక్షణ కోసం హైడ్రాను ఏర్పాటు చేయాలనే నిర్ణయం తీసుకున్నానని ఆయన గుర్తు చేశారు. విమర్శలు, ఆరోపణలను ఎదుర్కొని పని చేయడం వల్లే 35 ఏళ్ల క్రితం కనుమరుగైన బతుకమ్మకుంటను మళ్లీ బతికించుకున్నామని తెలిపారు. నగరవ్యాప్తంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మొదటి దశలో చేపట్టిన - మిగతా 2లో



## తలమానికంగా ఫ్యూచర్ సిటీ

- వచ్చే పదేళ్లలో ఇక్కడ ఫార్చ్యూన్ 500 సంస్థల పెట్టుబడులు
- మన చరిత్రను మనమే రాసుకుందాం

2

# నేడు నోటిఫికేషన్?

- ఎస్ఈసీ నోట్‌ఫైల్ సిద్ధం..
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు జిల్లాల రిజర్వేషన్ల జాబితాను అందజేసిన పీఆర్‌ఆర్‌డీ డైరెక్టర్
- జెడ్పీ సీఈవోలు, డీపీఓల నుంచి పీఆర్ కమిషనరేట్‌కు చేరిన రిజర్వేషన్లు




హైదరాబాద్

రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఈసీ) ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్, నోటిఫికేషన్ సోమవారం విడుదల కానున్నట్టు తెలుస్తోంది. ఆదివారం సాయంత్రం స్టేట్ ఎలక్షన్ కమిషనర్‌కు స్థానిక సంస్థల్లో సీట్ల రిజర్వేషన్ల జాబితాను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ డైరెక్టర్ డా.జి.సృజన అందజేశారు. రాష్ట్రంలోని 31 జిల్లాలకు (హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ మినహాయించి) సంబంధించిన జిల్లా ప్రజా పరిషత్ (జెడ్పీ), ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్‌లు, - మిగతా 2లో



## కల్లోల కరూర్!


- తొక్కిసలాటలో 40కి పెరిగిన మృతులు..
- ఆస్పత్రిలో 50 మందికి చికిత్స
- బాధితులకు సీఎం స్టాలిన్ పరామర్శ
- 2 లక్షల పరిహారం ప్రకటించిన మోదీ
- మృతుల కుటుంబాలకు 20 లక్షల చొప్పున అందజేస్తానన్న విజయ్
- సమగ్ర నివేదిక సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఉత్తర్వు జారీ

3



## స్వదేశీకి దన్ను!

- అమెరికా సుంకాల వేళ.. స్వదేశీ ఉత్పత్తులే కొనాలి
- ప్రధాని మోదీ మరోసారి దేశ ప్రజలకు పిలుపు
- 2న ప్రతి ఒక్కరూ 'ఖాదీ' కొనండి
- చేనేత, హస్తకళల రంగాల్లో కూడా గుణాత్మక మార్పులు వస్తున్నాయి
- వందేళ్లుగా సంఘ్ జాతి సేవలో అవిశ్రాంతంగా నిమగ్నమైంది'
- క్రమశిక్షణ, నిస్వార్థ సేవే సంఘ్ బలం



## 1న బంగాళాఖాతంలో అల్పపీడనం

- మరోవైపు ఈశాన్య అరేబియన్ సముద్రంలోనూ అల్పపీడనం ఏర్పడే అవకాశం
- దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మూడురోజుల పాటు వర్షాలు

2



# ఆసియా మనదే

**ఆసియా కప్ టైటిల్ నిలబెట్టుకున్న భారత్**
**టీమిండియాను గెలిపించిన తిలక్ వర్మ**

- భారత్‌కు విజయ 'తిలకం'
- ఫైనల్లో పాకిస్తాన్ చిత్తు
- 5 వికెట్లతో సూర్యకుమార్ బృందం ఘనవిజయం
- కుల్దీప్ యాదవ్‌కు 4 వికెట్లు

దాదాపు 18 ఏళ్ల క్రితం... టి20 వరల్డ్ కప్ ఫైనల్లో పాకిస్తాన్‌ను ఓడించి భారత్ జగజ్జేతగా నిలిచింది. ఇప్పుడు ఇన్నేళ్ల తర్వాత మరోసారి చిరకాల ప్రత్యర్థితో ఆఖరి సమరంలో గెలిచే అవకాశం వచ్చింది... వరల్డ్ చాంపియన్‌గా తమ స్థాయికి తగిన అంచనాలతో భారత్ మరోసారి ఫేవరెట్‌గా బరిలోకి దిగింది. గత రెండు మ్యాచ్‌ల ఫలితాలు చూస్తే టీమిండియాకు విజయం అతి సులువు అనిపించింది.

పాక్ బ్యాటింగ్ ముగిసిన తర్వాత లక్ష్యం మరీ చిన్నదిగా కనిపించింది. కానీ అనూహ్యంగా మ్యాచ్‌లో మలుపులు, ఉత్కంఠ, ఉద్వేగాలు... అన్నీ కలగలిసి మ్యాచ్ ఆఖరి ఓవర్ వరకు వెళ్లింది. సంజు సామ్సన్, శివమ్ దూబేలు తలా ఓ చేయి వేయగా... హైదరాబాద్ ఆటగాడు నంబూరి ఠాకూర్ తిలక్ వర్మ అసలైన హీరోగా అవతరించాడు. ఒత్తిడిని అధిగమించి అద్భుత షాట్లతో చివరి వరకు నిలిచిన తిలక్ చిరస్మరణీయ ఆటతో భారత జట్టును ఆసియా కప్ విజేతగా నిలిపాడు. ఎన్ని టైటిల్స్ గెలిచినా ఫైనల్లో పాకిస్తాన్‌ను ఓడించి సాధించే ట్రోఫీలో కిక్కే వేరు అని మరోసారి రుజువైంది.


11లో



# వెల్మకన్నె గ్రామంలో టిడిపి జెండా ఆవిష్కరణ సమావేశం



వెల్మకన్నె గ్రామంలో బక్కని నర్సింహులు జెండా ఆవిష్కరణ



**గట్టుప్పల్ ప్రభాతసూర్య 28** గట్టుప్పల మండల కేంద్రంలోని వెల్మకన్నె గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నర్సింహులు టిడిపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన పార్టీ సమావేశం ఉత్సాహంగా సాగింది. రైతుల భూముల విషయంలో టిడిపి పోరాటం చేస్తుంది ఈ సందర్భంగా నర్సింహులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం త్రిపుల్ ఆర్ భూముల విషయంలో రైతులను ఇబ్బంది పెడుతోందని, భూమి కోల్పోయిన రైతులకు భూమికి భూమి లేదా ప్రభుత్వ భూమిని కేటాయించాలని డిమాండ్ చేశారు. అలైన్మెంట్ మార్పులు చేసి రైతులను ఇబ్బందులకు గురిచేయడం సరైంది కాదని పేర్కొన్నారు. చంద్రబాబు పాలనలోనే అభివృద్ధి సాధ్యం హైదరాబాద్ అభివృద్ధి, తెలంగాణ అభివృద్ధి అన్నీ చంద్రబాబు ముఖ్యమంత్రి ఉన్నప్పుడే జరిగాయని ఆయన గుర్తుచేశారు. ప్రజాస్వామ్యవాదిగా పేరు పొందిన చంద్రబాబు తెలంగాణకు, దేశానికి అవసరమని తెలిపారు. నల్గొండ పోరాటల గడ్డ, ఎన్టీఆర్ పోటీ చేసిన ప్రదేశం కావడంతో టిడిపికి ఇక్కడ ప్రత్యేకమైన గౌరవం ఉందని అన్నారు. స్థానిక ఎన్నికల్లో పోటీ ఉంటుందనే సంకేతం చంద్రబాబు నిర్ణయం మేరకు రాబోయే స్థానిక ఎన్నికల్లో టిడిపి పోటీ చేస్తుందని, పార్టీ బలోపేతమే ప్రధాన లక్ష్యమని నర్సింహులు స్పష్టం చేశారు. ఈ క్రమంలో పిలుపునిచ్చారు. పలువురు నేతల సమక్షం ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు మాజీ అధ్యక్షుడు కుందారపు కృష్ణమాచారి, నియోజకవర్గ ఇంచార్జి బడుగు లక్ష్మయ్య, రాష్ట్ర నాయకులు గోసుకొండ వెంకటేశం, కొలను వేణుగోపాల్ రెడ్డి, ఎండి షరీఫ్, మండల అధ్యక్షుడు గడ్డం కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి ఎండి పాషా, గ్రామ శాఖ అధ్యక్షుడు కంపె శ్రీశైలంలతో పాటు పెట్టుగాళ్ల ఆంజయ్య, పార్వతమ్మ, మురళీధర్, జయేందర్, చింతకాయల రాజు, సూరపల్లి నరసింహ, గ్రామశాఖ అధ్యక్షులు, మండలాధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రితుమ్మల నాగేశ్వరరావు అసత్య ప్రచారం

: మాజీ ఆప్కో డైరెక్టర్ కర్నాటి వెంకటేశం
చేనేత సంక్షేమ పథకాలపై ప్రభుత్వం విఫలం
చేనేత రుణమాఫీ కాగితాలకే పరిమితం
నేతన్న భరోసా పథకంలో నిధులు జమ కాలేదు
యార్న్ సబ్సిడీ, మగ్గం పథకాలరు రద్దు
త్రిఫ్ట్ ఫండ్ చెల్లింపులు నిలిచిపోయాయి
"1000 కోట్ల నిధులు ఎక్కడ?"ప్రశ్నించిన లిమాజీ ఆప్కో డైరెక్టర్ కర్నాటి వెంకటేశం

**గట్టుప్పల్, ప్రభాతసూర్య సెప్టెంబర్ 28:** మాజీ జడ్పిటిసి సభ్యులు, మాజీ ఆప్కో డైరెక్టర్ కర్నాటి వెంకటేశం పత్రికా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర విమర్శలు గుప్పించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంత్యుత్సవంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన "ప్రభుత్వం నేతన్నల సంక్షేమానికి రూ.1000 కోట్లు కేటాయించింది, చేనేత రుణమాఫీ అమలు చేశాం" అన్న వ్యాఖ్యలు పూర్తిగా అసత్యం అని ఆయన అన్నారు. చేనేత రుణమాఫీ అమలే కాలేదు ముఖ్యమంత్రి ప్రకటించి ఏడాది గడిచినా రుణమాఫీపై ఎలాంటి చర్యలు జరగలేదని, ఇప్పటి వరకు ఒక్క చేనేత కార్మికుడి రుణమూ, సహకార సంఘాల రుణమూ మాఫీ కాలేదని వెంకటేశం ఆరోపించారు. నేతన్న భరోసా కింద నగదు జమ కాలేదు చేనేత అభయహస్తం పథకం కింద నేతన్న కార్మికుడికి ఇవ్వాల్సిన రూ.18,000/-, అనుబంధ కార్మికునికి ఇవ్వాల్సిన రూ.6,000/- కూడా ఇప్పటి వరకు ఖాతాల్లో జమ కాలేదన్నారు. "కేవలం అవగాహన సదస్సుల పేరిట కాలయాపన మాత్రమే జరుగుతోంది" అని ఎద్దేవా చేశారు. పథకాల రద్దు నిధుల నిలిపివేత గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన యార్న్ సబ్సిడీ 40పథకం, తెలంగాణ మగ్గం పథకం రద్దయి, ప్రతి జియోటాగ్ కార్మికుడికి ఇవ్వాల్సిన స్టాండ్ మగ్గాలు అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా త్రిఫ్ట్ ఫండ్ పథకం కింద కార్మికుల ఖాతాల్లో నెలనెలా జమ కావాల్సిన నిధులు కూడా నిలిచిపోయాయని పేర్కొన్నారు. "1000 కోట్లు ఎక్కడ?" "ప్రభుత్వం కాగితాల మీదనే నిజంగానే కేటాయించి ఉంటే, అవి ఏ పద్దుల కింద, ఎప్పుడూ విడుదలయ్యాయో బహిరంగంగా చెప్పాలి" అని కర్నాటి వెంకటేశం డిమాండ్ చేశారు.



# నిజాం గుండెల్లో భయాన్ని సృష్టించిన వీర యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

మన ఆలోచన సాధన సమితి (మాస్) వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు

**నాగోల్, సెప్టెంబర్ 28( ప్రభాత సూర్య):** మన ఆలోచన సాధన సమితి (మాస్) వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు ఆధ్వర్యంలో చేనేత ముద్దుబిడ్డ, స్వతంత్ర సమరయోధుడు, తెలంగాణ తొలి దశ, మలిదశ ఉద్యమ కారులు శ్రీ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 110 జయంతి వేడుకలు మన ఆలోచన సాధన సమితి (మాస్) ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. దుడుకు గోవర్ధన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ మాట్లాడుతూ చేనేత పద్మశాలి కులలే కాక బలహీన వర్గాల అభ్యునతి కోసం నిరంతరం కృషి చేస్తూ ఆదర్శ మంతమైన జీవితాన్ని కొనసాగించడమే కాక ఆనాడు నిజాం వ్యతిరేక ఉద్యమాలలో చురుకుగా పాల్గొని సంవత్సరాల వయసులో ఉన్న తీవ్ర చలిని లెక్కచేయకుండా ఢిల్లీలో దీక్ష చేయడం జరిగిందని అటువంటి ఆదర్శ ఉద్యమకారున్ని స్ఫూర్తిగా ఉంచుకోవడం నేటి తరాల బాధ్యత కాబట్టి నేటి సమాజాన్ని చైతన్యవంతం చేయడానికి కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తి ఎంతో అవసరం ఆ మార్గంలో ప్రయాణించాలని మన ఆలోచన సాధన సమితి (మాస్) ప్రయత్నం చేస్తుందని అలాగే బీసీ కులలో చైతన్యం, బీసీ భావజాల వ్యాప్తి జరగాలి అని దీనికి బీసీ కులలో ఉన్న మేధావులు, విద్యావేత్తలు ఉద్యోగులు ముందుకు రావాలి అని కోరడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులుగా ఓయూ మాజీ వైన్స్ ఛాన్సర్ ప్రొఫెసర్ శ్రీరామదాసు రామచంద్రం, మాస్ గౌరవాధ్యక్షులు, గడ్డం నరసింహ గౌడ్, దొంత ఆనందం, పూస నరసింహ, నేరెళ్ల దేవేందర్ జి, మాస్ సలహా మండలి సభ్యులు ప్రొఫెసర్ తడక యాదగిరి, హైకోర్టు బార్ కౌన్సిల్ మెంబర్ బురం శంకర్, తెలంగాణ పద్మశాలి సంఘం అధ్యక్షులు గోషిక యాదగిరి, రాష్ట్ర సచివాలయ బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు తిరందాసు యాదగిరి, తెలంగాణ లెక్చరర్ ఫోరం చైర్మన్ ప్రొఫెసర్ కత్తి వెంకటస్వామి గౌడ్, లెక్చరర్ ఫోరం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు అమృతం మార్కండేయ, ల ఎల్.పి.టి మార్కెట్ అధ్యక్షులు కోమటి సత్యనారాయణ, ఫార్మా డి కంపెనీ యజమాని మిరియాల శేషయ్య, పద్మశ్రీ అవార్డు గ్రహీత గజం గోవర్ధన్, ఆఫీసర్ అసిస్టెంట్ స్టేట్ ఎలక్షన్ ఆఫీసర్ కుర్రే సత్యనారాయణ, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి అధ్యక్షులు గోపి రజక, ఆర్టీసీ రాష్ట్ర బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న హరికిషన్, మాస్ రాష్ట్ర ప్రధాన



కార్యదర్శి బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్, మల్లికార్జున గౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెద్దవూర బ్రహ్మయ్య, కొంపోజు నరహరి చారి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చుక్కల సత్యనారాయణ గంగపుత్ర, రాష్ట్ర కార్యదర్శి శ్రీగాది కృష్ణయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధులు ఆవుల వెంకట యాదవ్, రాష్ట్ర కార్యదర్శి గునిగంటి చంద్రశేఖర్ గౌడ్, సిలువేరు శంకర్ ప్రజాపతి కోశాధికారి నాంపల్లి రవి ప్రజాపతి , రాష్ట్ర సోషల్ మీడియా ఇన్చార్జ్ మహంకాళి సదాశివుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోద లింగస్వామి గౌడ్, సుంచు శ్రీనివాస్, పద్మశాలి కుల సంఘం నేతలు మేధావులు విద్యావేత్తలు బీసీ ఉద్యమకారులు పాల్గొనడం జరిగింది.

# శ్రీ సత్యసాయి సేవా సమితి, నల్లగొండ

**నల్గొండ సెప్టెంబర్ 28 ప్రభాత సూర్య** ఓం శ్రీ సాయిరాం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శతవర్ష వేడుకలలో భాగముగా ఆదివారం ప్రపంచ గుండె దినోత్సవం పురస్కరించుకొని భారత దేశములోని అన్ని శ్రీ సత్యసాయి సేవా సమితి లలోనీ బాలవికాస్ పిల్లలు, యువత మరియు సేవాదళ్ సభ్యులు గుండె జబ్బులకు కారణాలు, ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కలిపించుటకై ప్లకార్డులు, స్లోగన్ బోర్డులు ఉపయోగించుకుంటూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగముగా ఈరోజు స్థానిక శ్రీ సత్యసాయి సేవా సమితి, నల్లగొండ సమితి సభ్యులు నల్లగొండ లోని నాగార్జున ప్రభుత్వ కళాశాల నుండి రాఘవేంద్ర కాలనీలో గల శ్రీ సత్యసాయి ఆధ్యాత్మిక సేవా కేంద్రం వరకు గుండె జబ్బులకు కారణాలు, ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కలిపించుటకై ప్లకార్డులు, స్లోగన్ బోర్డులు ఉపయోగించుకుంటూ ర్యాలీ నిర్వహించడం జరిగింది.గుండె ఆరోగ్యంగా ఉండడానికి ఈ కింది ఆహార పదార్థాలు తీసుకొనవలెను. మొలకలు, ఆకు కూరగాయలు, గింజలు, పచ్చికొబ్బరి నిమ్మకాయ రసం, గ్రీన్ టీ, తేనె ప్రతిరోజు ఐదు లీటర్ల మంచినీళ్లు తీసుకోవాలి. గుండెకు హాని నిచ్చే పదార్థాలు, జింక్ ఫుడ్స్, నూనెలో వేయించిన పదార్థాలు, నాన్ వెజ్, హాల్క్ హాల్, బేకరీ ఫుడ్స్ అతిగా కారం ఉప్పు పులుపు, కూల్ డ్రింక్స్ తీసుకోకుండా జాగ్రత్తపడవలనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ పున్న విశ్వేశ్వర్, తుకారం,



మదన్మోహన్, మల్లికార్జున్, చంద్రయ్య, యాదగిరి, జగదీష్, నర సింహ, కృష్ణ, జిల్లా యూత్ కోఆర్డినేటర్ శ్రీమతి జయ శ్రీ, కంచర్ల విజయరెడ్డి, దేవీ నాగేశ్వర్ రావు, పార్వతి, కౌశిక ఇంకా బాలవికాస్ విద్యార్థులు పాల్గొన్నారు.రి

## గట్టుప్పల్‌లో భగత్ సింగ్ జయంతి వేడుకలు

స్వాతంత్ర సమరయోధుడి త్యాగాలను స్మరించిన డివైఎఫ్ఐ



**గట్టుప్పల్, ప్రభాత సూర్య సెప్టెంబర్ 28** డివైఎఫ్ఐ గట్టుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు షాహిద్ భగత్ సింగ్ 118వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కార్యాలయంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి మాట్లాడుతూ, "భగత్ సింగ్ కేవలం స్వాతంత్ర సమరయోధుడే కాదు, యువతకు దిశా నిర్దేశకుడైన విప్లవ వీరుడు. ఆయన ఆలోచనలు, త్యాగం ప్రతి తరం యువతకు స్ఫూర్తి కావాలి" అని అన్నారు. డివైఎఫ్ఐ మండల కార్యదర్శి పసుపుల ఏడుకొండలు మాట్లాడుతూ, "సామాజిక మార్పు కోసం యువత ముందుకు రావాలి. భగత్ సింగ్ కలలుగన్న సమాజ నిర్మాణం వైపు మనం కృషి చేయాలి" అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి మలిగ శివ, ఉపాధ్యక్షులు పసుపుల నవీన్, సిఐటియు మండల కన్వీనర్ కర్నాటి సుధాకర్, చేనేత సంఘం నాయకులు కర్నాటి వెంకటేశం, ప్రజా సంఘాల నాయకులు బుచ్చిరెడ్డి, నరసింహ, చంద్రయ్య, చెన్నయ్య, అశోక్, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహా చండీహెూమం.. అన్నదానం

-పాల్గొన్న పలువురు దంపతులు

-అన్నదాన ప్రభువుకు ఘన సన్మానం



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్ రైల్వే స్టేషన్ లో దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఆదివారం కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన అమ్మవారు మహా చండీ అమ్మవారిగా భక్తులకు దర్శనమిచ్చింది.వేద పండితులు ఆధ్వర్యంలో చండీహెూమం ఘనంగా జరిగింది.గణపతిపూజ, పుణ్యాహవచనం అనంతరం అమ్మవారికి చండీ,సప్తసతి పారాయణలు, మూలమంత్రజపములు పఠించారు. పవిత్ర హెూమగుండంలో పలువురు దంపతుల చేత సుగంధద్రవ్యాలను అర్పించి పూర్ణాహుతి గావించారు. చతుర్వేదపండితుల వేదాశీర్వచనాలు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.పూల లావణ్య, వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పూల అనసూజ, సతయ్య జ్ఞాపకార్థంగా అన్నదానం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున్న పాల్గొని అన్నప్రాదాన్ని స్వీకరించారు.అనంతరం అన్నదాన ప్రభువు పూల వెంకటేష్ కుటుంబం సభ్యులను బస్తి పెద్దలు మాధవ రెడ్డి, సుధాకర్ గౌడ్, కుమార్ యాదవ్, రాజు,కరుణాకర్ గౌడ్ తదితరులు ఘనంగా సన్మానించి అభినందించారు.అమ్మవారి ఆశీస్సులు అన్నదాత పై ఉండాలని గత రెండు సంవత్సరాలుగా అన్నదానం చేస్తూ దాతృత్వాన్ని చాటుకుంటున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గట్టుప్పల్‌లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం

స్తంభాలకు విద్యుత్ వైర్లు లేకుండానే విద్యుత్ దీపాలు

కనెక్షన్ లేనిది ఎలా వెలుగుతాయి విద్యుత్ దీపాలు



**గట్టుప్పల్ ప్రభాతసూర్య 28** గట్టుప్పల్ మండల కేంద్రంలో విద్యుత్ స్తంభాలపై వీధి దీపాలు అమర్చినా, వాటికి అవసరమైన కేబుల్ వైర్లు కనెక్షన్లు లేకపోవడం స్థానిక ప్రజల్లో ఆగ్రహం రేపుతోంది. కాంట్రాక్టర్ స్తంభాలకు లైట్లు కట్టించినప్పటికీ, విద్యుత్ సరఫరా లేని కారణంగా ఆ లైట్లు వెలగకపోవడంతో ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేకుండా పోయింది. గ్రామంలో రాత్రి వేళల్లో చీకటి సమస్య కొనసాగుతుండటంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల డిమాండ్ మేరకు స్తంభాలు ఏర్పాటు చేసి లైట్లు కట్టించినా, కనెక్షన్లు ఇవ్వకపోవడం కాంట్రాక్టర్ పనితీరుపై అనుమానాలు రేకెత్తిస్తోంది. స్థానికులు సంబంధిత అధికారులను వెంటనే చర్యలు తీసుకోవాలని, వీధి దీపాలకు కేబుల్ కనెక్షన్లు పూర్తి చేసి లైట్లు వెలిగేలా చూడాలని కోరుతున్నారు.

## మునుగోడు మండల కేంద్రంలో అతి తక్కువ ధరకి, రుచికరమైన బిర్యాని




**మునుగోడు, సెప్టెంబర్ 28( ప్రభాత సూర్య):** నల్లగొండ జిల్లా, మునుగోడు మండల కేంద్రంలో నూతనంగా పి ఎల్ ఎస్ బిర్యానీ సెంటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి,మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పి ఎల్ ఎస్ బిర్యానీ సెంటర్ అధినేత పందుల లింగస్వామి మాట్లాడుతూ, అతి తక్కువ ధరకి, రుచికరమైన బిర్యాని మునుగోడు మండల కేంద్రంలో ప్రతి రోజు అందుబాటులో ఉంటుందని, అదేవిధంగా ఆర్డర్లపై బిర్యాని సప్లై చేపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎండి అన్వర్, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు, మాజీ ఉప సర్పంచ్ పందుల పవిత్ర – శ్రీను, పందుల సంపత్, కుమార్, ఎర్రబెల్లి శంకర్ రెడ్డి, అనంత సాయికుమార్, సునీల్, సులేమాన్, కట్టెల సుఖేందర్, తదితరులు పాల్గొన్నారు.

# గణం నరసింహ కురుమకు మహానంది అవార్డు

- జాతీయ పురస్కార సన్మాన పత్రం బహుకరణ

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 28( ప్రభాత సూర్య):** సామాజిక సేవా కార్యక్రమాలు బీసీ సంక్షేమ సంఘం ద్వారా ఉద్యమ నేత రంగంలో విశేషంగా కృషి చేస్తూ, దూసుకు పోతున్న, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, గనం నర్సింహ్మ కురుమ కి తెలుగు భాషా సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ వారు గుర్తించి "మహానంది" అవార్డు, "జాతీయ పురస్కార సన్మాన పత్రం" ఆదివారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రముఖ సినీ నటుడు బాబు మోహన్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కురుమ గూడెం గ్రామానికి చెందిన ఘనం నరసింహ కురుమ గత కొన్ని సంవత్సరాలుగా పార్టీలతో సంబంధం లేకుండా పార్టీలకు అతీతంగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ తరుణంలో బీసీ సంక్షేమ శాఖ సంఘం పెద్దలు గుర్తించి బీసీ సంక్షేమ రాష్ట్ర సంఘంలోకి ఆహ్వానించి కొన్ని బాధ్యతలుని అప్పజెప్పడం జరిగినది. అట్టి బాధ్యతలను బాధ్యతాయుతంగా చూసుకుంటూ,ఎంతో మందికి తన సాయశక్తులతో పేదవారికి సహాయం చేస్తూ, విద్యారంగంలో వెనుకబడిన పేద విద్యార్థులకు గాని, మరి ఇతర సమస్యలతో ఉన్నవారికి గాని తన వంతు శక్తివంతన లేకుండా సహృదయంతో ఎన్నో సేవా కార్యక్రమాలు జరిపారు. ఇట్టి సేవా కార్యక్రమాలను చేస్తున్న గణం నరసింహ కురుమను గుర్తించి తెలుగు భాష సంస్కృతి సాహితి సేవా ట్రస్ట్ వారు గతంలో కూడా సన్మానం చేయడం జరిగింది. అప్పటినుండి ఇంకా తన సేవా కార్యక్రమాలను ఉధృతం చేయడం తెలుసుకొని ఈరోజు కూడా మంచి గౌరవాన్ని అందించారు ఆ ట్రస్ట్ వారు. ఈ సందర్భంగా గణం నరసింహ కురుమ మాట్లాడుతూ ఈ అవార్డు అందజేసిన తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ తెలంగాణ సంస్కృతి సాహితి బుక్ ఆఫ్ రికార్డ్ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ మాచవరం గౌరీ శంకర్ కి కృతజ్ఞతతో హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని ఈ అవార్డుతో సేవా కార్యక్రమాలు చేయడంలో మాపై మరింత బాధ్యత పెరిగిందని ముందు ముందు అనేక కార్యక్రమాలు నా శక్తిమేర సేవా కార్యక్రమాలు, ఉద్యమ కార్యక్రమాలు నిర్వహించడానికి ముందు ఉంటానని అన్నారు.



## శ్రీ మహాచండీ దేవి అలంకరణలో

పూజలందుకున్న దుర్గాదేవి



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 28( ప్రభాత సూర్య)** యాదాద్రి భువనగిరి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రము లోని శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణేశ్వరి నిత్య అన్నప్రసాద సేవ ఆశ్రమ ట్రస్ట్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏడవ రోజు శ్రీ మహాచండీ దేవి అలంకరణలో అమ్మవారు దర్శనమివ్వగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఆశ్రమం వ్యవస్థాపకులు శ్రీ శ్రీ శ్రీ శంకరానంద స్వామి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఎన్టీఆర్ కాలనీలో దేవి నవరాత్రుల ఉత్సవాలు



**నల్గొండ సెప్టెంబర్ 28 ప్రభాత సూర్య** నల్గొండ పట్టణం గిరికబావి గూడెం ఎన్టీఆర్ కాలనీలో ఆదివారం వాయుపుత్ర యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, మహా చండి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో గురు స్వామి జిలకర శ్రీనివాసు, యాదమ్మ, లింగస్వామి, సాయిరాం, అన్నపూర్ణ, పద్మమ్మ, సందీపు, కాసాని రాదు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల ఉత్సవాలు



**నల్గొండ సెప్టెంబర్ 28 ప్రభాత సూర్య** నల్గొండ పట్టణం హనుమాన్ నగర్ లో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి మహా చండి అలంకారంలో భక్తులకు దుర్గాదేవి దర్శనం ఇచ్చారు పూజలు అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పగిళ్ల శివ, రావుల రాజశేఖర్,, శివశంకర్, రవి, సందీప్, గజ్జి శివ, మంజునాథ్, నవీన్, గంజి శ్రీనివాస్ షణ్ముఖ చారి శ్రీరామదాసు గంజి శివ తదితరులు పాల్గొన్నారు

## ప్రధాని మన్ కీ బాత్ వీక్షించిన భాజపా నాయకులు



**చౌటుప్పల్. సెప్టెంబర్ 28. ప్రభాత సూర్య :** ప్రధాని నరేంద్ర మోడీ 126వ మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్ ఆధ్వర్యంలో స్థానిక భాజపా నాయకులు ఆదివారం వీక్షించారు. మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని, అక్టోబర్ 2న ఖాదీ వస్త్రాలు కొనుగోలు చేయాలని, యువత దేశ సంఘటితం కోసం పనిచేయాలని ఉపన్యసించినట్లు కైరం కొండ అశోక్ తెలియజేశారు . ఈ కార్యక్రమంలో చౌటుప్పల మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్, దూడల బిక్షం గౌడ్,కంచర్ల గోవర్ధన్ రెడ్డి,గుజ్జుల సురేందర్ రెడ్డి, ఉడుగు వెంకటేశం గౌడ్,ఉడుగు యాదయ్య గౌడ్, పోలోజు భాస్కర్ చారి, బోయ సాధనందం తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబ అమ్మాయికి ప్రభుత్వ ఉద్యోగం



**పెబ్బేరు సెప్టెంబర్ 28 ప్రభాత సూర్య :** ఇటీవల విడుదలైన గ్రూప్ 2 ఫలితాల్లో పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని చెల్లిమిళ్ల గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన సోని అనే అమ్మాయి ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపికైంది. వివరాల్లోకి వెళ్తే.. చెలమిళ్ల గ్రామానికి చెందిన ఎ. రాముడు, సువర్ణలు పెబ్బేరు పట్టణంలోని కర్నూలు వెళ్లే రోడ్డులో చిన్న టీ హోటల్ నడుపుతూ పిల్లలను చదివించారు. వారికి ముగ్గురు సంతానం కాగా అందులో సోని చిన్నది. పీజీ పూర్తి చేసింది. గ్రూప్స్ కోసం ప్రత్యేకంగా ప్రిపేరై పరీక్షలు రాసింది. ఫలితాల కోసం వేచిచూడగా ఎట్టకేలకు ఆమెను ప్రభుత్వం ఉద్యోగం వరించింది. ఉమెన్ డెవలప్మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్లో ఎక్స్టెన్షన్ ఆఫీసర్(గ్రేడ్ 1 సూపర్వైజర్) గా ఎంపికైంది. అమ్మాయికి జాబ్ రావడంతో వారి కుటుంబంలో సంతోషం వెల్లివిరిసింది. ప్రభుత్వ శాఖలో జాబ్ కొట్టినందుకు చాలా హ్యాపీగా ఉందని దానికి తగిన న్యాయం చేస్తూ ఉన్నత శిఖరాలను చేరుకునేందుకు ప్రయత్నిస్తానని సోనీ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# అమ్మవారి అనుగ్రహం అందరిపై ఉండాలి





చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్

**చౌటుప్పల్, సెప్టెంబర్ 28, ప్రభాత సూర్య :** అమ్మవారి అనుగ్రహం ఎల్లవేళలా అందరిపై ఉండాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ కంఠమహేశ్వర స్వామి కమాన్ దగ్గర భగత్ సింగ్ నగర్ కాలనీ లో గత 4 సంవత్సరాలుగా దేవీ నవరాత్రి ఉత్సవాలను కన్నుల పండుగగా నిర్వహిస్తున్నారు. ఆదివారం బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం వారి చేతుల మీదుగా ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నర్సింహ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, మాజీ కౌన్సిలర్ సందగళ్ళ విజయ సతీష్ గౌడ్, భావండ్లపల్లి ఆనంద్, సతీష్, లింగస్వామి, శివశంకర్, రాజశేఖర్, నరేందర్, అంకిత్, మచ్చేందర్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మన్ కీ బాత్ వీక్షించిన బిజెపి నాయకులు



**చౌటుప్పల్. సెప్టెంబర్ 28. ప్రభాత సూర్య:** భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో 28,29,32 ,39,40,51,53, 56 బూతులలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 126 వ, ప్రాయోజిత కార్యక్రమం మనసులో మాట ఈ యొక్క కార్యక్రమంలో దేశ ప్రజలనుదేశించి నరేంద్ర మోడీ ప్రసంగాన్ని ఆదివారం టీవీలో ఆదివారంచౌటుప్పల్ భాజపా నాయకులు వీక్షించారు. భారత స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ పుట్టినరోజు, గాయని లతా మంగేష్కర్ జన్మదినాని గుర్తు చేశారని బిజెపి పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ తెలిపారు. భగత్ సింగ్ ధైర్య సాహసాలను గుర్తు చేశారని, అలాగే లతా మంగేష్కర్ ఎన్నో జాతీయ గీతాలను ఆలపించి దేశ ప్రజలకు తన యొక్క గాంధార్వాన్ని వినిపించారని ఈ సందర్భంగా ప్రధాని గుర్తు చేశారని తెలిపారు. దుర్గామాత నవరాత్రులు ప్రతి భారతీయులు జరుపుకుంటున్నారు. దేశ ప్రజలకు దసరా, ఈ దసరాకు 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఆర్ఎస్ఎస్ ఎంతో అద్భుతమైనదని తెలిపినట్లు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో చౌటుప్పల పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్, మాన్ కి బాత్ చౌటుప్పల్ మున్సిపల్ కన్వీనర్ రమణగోని శంకరయ్య, సీనియర్ నాయకులు దూడల బిక్షం గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి,ఊడుగు వెంకటేశం గౌడ్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ఉడుగు యాదయ్య గౌడ్, కడారి ఐలయ్య, పర్నే శ్రీనివాస్ రెడ్డి, కొండాపురం దుర్గయ్య,తూర్పునూరి నరసింహ, పర్నే శేఖర్ రెడ్డి , జి.వెంకట్ రెడ్డి, పి. అంజిరెడ్డి, పి. మహేశ్వర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు బాతరాజు ప్రవీణ్, ఇటికాల దామోదర్ రెడ్డి, పి.సంతోష్ రెడ్డి, బి లింగస్వామి, బి. గణేష్, శివశంకర్, బత్తుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవములు







**చౌటుప్పల్. సెప్టెంబర్ 28. ప్రభాత సూర్య:** డాక్టర్ కేశవరావు బలిరామ్ హెగ్డే వార్ స్థాపించిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం ఈ విజయదశమి పర్వదినము నాటికి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా శతాబ్ది ఉత్సవాలను చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తోట లవన్ కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ... వ్యక్తి నిర్మాణం, వ్యక్తి సౌశీల్యం కొరకు ఆర్ఎస్ఎస్ ను స్థాపించడం జరిగిందని తెలిపారు. దేశభక్తిని పెంపొందించడానికి ఆర్ఎస్ఎస్ కృషి చేస్తున్నట్లు వివరించారు. పంచ పరివర్తన ద్వారా కుటుంబంలో మార్పు తీసుకుని రావడం జరుగుతుందన్నారు. పర్యావరణాన్ని రక్షించి సామరస్యత పాటించాలన్నారు. గడప లోపల కులం గడప బయట హిందువులం అన్న పౌర నియమావాళిని పాటించాలన్నారు. దేశం పట్ల ప్రతి పౌరుడు భక్తి కలిగి ఉండాలన్నారు. సమాజ హితం కోసం అందరిని కలుపుకుపోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రినీటి విద్యా సంస్థల చైర్మన్ కేవీబీ కృష్ణారావు, స్థానిక భాజపా నాయకులు, స్వయంసేవక్ సంఘ సేవకులు, ప్రజలు పాల్గొన్నారు,

# శ్రీనగర్ కాలనీలో దేవి నవరాత్రుల ఉత్సవాలు

ఆ బంజానేయ ఆలయ కమిటీ చైర్మన్ ఆకునూరి సత్యనారాయణ



**నల్గొండ సెప్టెంబర్ 28 ప్రభాత సూర్య** నల్గొండ పట్టణం శ్రీనగర్ కాలనీ పానగల్ రోడ్ శ్రీ అబంజనేయ స్వామి దేవాలయంలో దేవి నవరాత్రి ఉత్సవాల భాగంగా ఆదివారం మహా చండి అలంకారంగా దుర్గాదేవి భక్తులకు దర్శనమిచ్చారు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలే కమిటీ చైర్మన్ ఆగునూరి సత్యనారాయణ మాట్లాడారు అమ్మవారు ఆశీస్సులు శ్రీనగర్ వాసులకు పట్టణ ప్రజలకు, పిల్లాపాపలతో, సుఖ సంతోషాలతో, పాడి పశుసంపదలతో, అష్ట ఐశ్వర్యాలతో కలగాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆకునూరి లక్ష్మీనారాయణ, రాగిణి లక్ష్మమ్మ, ఉమారాణి, రేణుక, శివ ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు

## జే ఆర్ ఫ్యాషన్స్ వస్త్ర దుకాణం ప్రారంభం

- ఎంఏ జబ్బర్



**నల్గొండ సెప్టెంబర్ 28 ప్రభాత సూర్య** నల్గొండ పట్టణం హైదరాబాద్ రోడ్డులో గల దారులు మసీద్ ఎదురుగా ఆదివారం జే ఆర్ ఫ్యాషన్స్ వస్త్ర దుకాణాన్ని, ఎం ఏ జబ్బర్ ప్రారంభించి మాట్లాడారు నమ్మకం నాణ్యతకు మారుపేరు జేఆర్ ఫ్యాషన్ ఈ యొక్క షాప్ లో పురుషుల రకరకాల బ్రాండ్ కలిగిన షర్ట్స్, టీ షర్ట్స్, పాయింట్లు మొదలైన లభించును ఈ అవకాశాన్ని పట్టణ గ్రామీణ కస్టమర్లు సద్వినియోగం చేసుకోగలరని కోరారు ఈ కార్యక్రమంలో ఎంఏ జాఫర్, ఇస్మాయిల్, వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక శాఖ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 28:** తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను శనివారం సంగారెడ్డి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో సంగారెడ్డి మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళలు సంప్రదాయబద్ధంగా పూలతో బతుకమ్మలను పేర్చి నృత్యాలు చేస్తూ ఆనందంగా వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మ వేడుకలు తెలంగాణ ఆత్మను ప్రతిబింబిస్తూ సమాజంలో ఐక్యత, స్నేహభావం పెంపొందించే వేదికగా నిలుస్తాయని మహిళా ఉద్యోగులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,మహిళా ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ పాటలతో సంబరాలను జరుపుకున్నారు.

## యువ చైతన్య యూత్ నూతన కార్యవర్గం

౧- నూతన అధ్యక్షులుగా ఉడుగు నరేందర్



**చిట్యాల, సెప్టెంబర్ 28( ప్రభాత సూర్య ):** చిట్యాల మున్సిపాలిటీ లోని యువ చైతన్య యూత్ నూతన కార్యవర్గాన్ని మార్కెట్ యార్డ్ నుండి నిర్వహించారు నూతన అధ్యక్షులుగా ఉడుగు నరేందర్, ఉపాధ్యక్షులు గా అక్కనపల్లి నవీన్, ప్రధాన కార్యదర్శి సాయి మణిదీప్ కోశాధికారిగా జడల గణేష్ గౌరవ అధ్యక్షులుగా జడల ధర్మేష్ గౌరవ సలహాదారుడిగా ఆవుల ఆనంద్ కార్యదర్శిగా ఏళ్ల సిద్ధార్థ కార్య సహాయ కార్యదర్శిగా కీమసాత్విక్ జనగా కార్తీక్ సోషల్ మీడియా ఇన్చార్జిగా ఆవుల ఉదయ్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నీళ్ల శివప్రసాద్ ,పోకూరి జగన్, పాశం నవీన్ రెడ్డి,కిరణ్ ,శ్రీకాంత్ ,మల్లికార్జున్, ప్రశాంత్ ,నరసింహ చారి ,ఖలీల్ ఖదీర్ ,కౌశిక్, అబిందా తదితరులు పాల్గొన్నారు

## జంతువులకు ఉచితంగా రేబీస్ టీకాలు

పశువైద్యాధికారి విజయ్ కుమార్



**పెబ్బేరు సెప్టెంబర్28 ప్రభాత సూర్య** ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా పెబ్బేరు పట్టణంలోని పశు వైద్యశాలలో పశు వైద్యాధికారి విజయ్ కుమార్ పెంపుడు జంతువులైన కుక్కలకు, ఆదివారం రేబీస్ వ్యాధి టీకాలను ఉచితంగా వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూనోట్రిక్ వ్యాధులు అనగా జంతువల నుండి మనుషులకు వచ్చే వ్యాధులని, ఈ వ్యాధులలో రేబీస్ అనే వ్యాధి చాలా భయంకరమైనదని అన్నారు. ఈ రేబీస్ వ్యాధి ముఖ్యంగా పెంపుడు కుక్కలు, పిల్లులు మొదలగు జంతువుల ద్వారా మానవులకి సంక్రమిస్తుందని అన్నారు. పెంపుడు జంతువులకు,ముఖ్యంగా కుక్కలకు, యజమానులు యాంటీ రేబీస్ టీకాలు తప్పనిసరిగా వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివాజీ, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జనని హాస్పిటల్ డాక్టర్ల నిర్లక్ష్యంతో అమ్మాయి మృతి

ప్రాణం విలువ రెండు లక్షలే
హాస్పిటల్ ముందు బాధితుల గోస
పూటకో హాస్పిటల్ వెలుగులోకి వస్తున్నాయి
అధికారులు పట్టించుకోండి అయ్యా

**పెబ్బేరు సెప్టెంబర్ 28 ప్రభాత సూర్య** వైద్యుల నిర్లక్ష్యంతోనే ఓ బాలిక మృతి చెందిన సంఘటన వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో వెలుగుచూసింది. మృతురాలి కుటుంబ సభ్యులు,తెలిపిన వివరాల ప్రకారం వీపనగండ్ల మండలం గోవర్ధనగిరి గ్రామానికి చెందిన శిరీష,రాముడు దంపతుల కూతురు రమ్య(05) ఆదివారం తెల్లవారుజామున కడుపునొప్పితో బాధపడుతుండగా దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన చిన్నారిని చికిత్స నిమిత్తం పెబ్బేరు పట్టణంలోని జనని హాస్పిటల్‌కు తీసుకొచ్చారు.హాస్పిటల్‌కు తీసుకొచ్చి తమ కూతురుని కాపాడాలని ఆస్పత్రి వైద్యులను వేడుకున్నారు.దీంతో ఆసుపత్రి వైద్యులు కడుపునొప్పి తగ్గడానికి నాలుగు ఇంజక్షన్లు ఇచ్చారు. తర్వాత బాలికకు కడుపు నొప్పి తీవ్రతరం కావడంతో లోపల పేగు మడత పడిందని వేరే ఆస్పత్రికి తీసుకెళ్లాలని ఉచిత సలహ




ఇచ్చారు.అక్కడి నుంచి మహబూబ్ నగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా మార్గమధ్యంలోనే బాలిక మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.పెబ్బేరు ప్రవేట్ ఆసుపత్రి వైద్యులు సరైన వైద్యం అందించకపోవడంతో పరిస్థితి విషమించి రమ్య మృతి చెందిందని బాలిక తల్లిదండ్రులు ఆరోపించారు.విషయం తెలుసుకున్న రమ్య బంధువులు ఆస్పత్రికి చేరుకుని పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు.. పలువురు రాజకీయ నాయకుల మధ్య బాలిక కుటుంబానికి రూ.2 లక్షలు ఇచ్చేలా ఒప్పందం కుదిర్చినట్టు సమాచారం.ఇట్టి విషయంపై పెబ్బేరు ఎస్ఐని వివరణ కోరగా



ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

## శక్తికి రూపం దుర్గామాత స్వరూపం

అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన
ఎర్రబెల్లి సతీష్ రావు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 28 (ప్రభాత సూర్య) :** దుర్గా దేవి నవ రాత్రుల సందర్భంగా శేరిలింగంపల్లి నియోజికవర్గం, డివిజన్ ఆల్విన్ కాలనీ వి.పి నగర్ లోని టీం బ్రదర్స్ యూత్ ఆధ్వర్యంలో, ధాతాత్రేయ కాలనీ లోని దేవి ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో, దేవి నవరాత్రి ఉత్సవ్ కమిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా మాత మండపాలలో ఎర్రబెల్లి సతీష్ రావు ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మండప నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆయా దేవి ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామం లో బతుకమ్మ సంబరాలు...



**మాదాపూర్ ప్రభాత సూర్య :** మాదాపూర్ లో నీ శిల్పారామం లో నవరాత్రి, బతుకమ్మ మరియు దసరా సెలెబ్రేషన్స్ అండ్ సారీస్ అఫ్ ఇండియా మేళ ను నిర్వహిస్తున్నారు. డెవలప్మెంట్ అఫ్ కమీషనర్ హ్యాండ్లూమ్స్, గవర్నమెంట్ అఫ్ ఇండియా మరియువీవెర్స్ సర్వీస్ సెంటర్ హైదరాబాద్ వారి ఆధ్వర్యం లో దాదాపుగా వంద చేనేత స్టాల్స్ ఏర్పాటుచేయడం జరిగాయి. బనారస్, చెందేరి, కోట, గుజరాతీ, ఉప్పాడ, బనారస్, కాశ్మీరీ, మొదలైన చీరలు సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి. శ్రీమతి రష్మీ సచిదానందా శిష్య బృందం భరతనాట్య ప్రదర్శనలో పుష్పాంజలి, గణపతి స్తుతి, అంబ స్తవం, దేవి కృతి మొదలైన అంశాలను ఆకాంక్ష, సాయి నేహా, సంభవి, వేదాంసీ, సిరి లు ప్రదర్శించారు. శ్రీమతి బాల త్రిపురసుందరి గారి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో పాహి పాహి బాలగణపతి, కామాక్షి స్తుతి, భావయామి రామలింగేశ్వరం, కామాక్షి స్వరజతి, నటరాజ స్తుతి, దేవీస్తుతి అంశాలను యజ్ఞశీక, ప్రియఃసిని సంజన, అనురిత, చైత్రహాసిని లు ప్రదర్శించారు. శిల్పారామం మహిళా సిబ్బంది బతుకమ్మ ను పేర్చి సందర్శకులతో కలిసి ఆడుకున్నారు.

## దుర్గామాత పూజా కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** మియా పూర్ డివిజన్ పరిధిలోని దత్తసాయి కాలనీలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంలో దుర్గా మాత మండపం ను సందర్శించిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యలమంచి ఉదయ్ కిరణ్, మన్నేపల్లి సాంబశివరావు , తాండ్ర రాంచందర్ గౌడ్, రవికుమార్, శంకర్, వెంకట్ రెడ్డి, రాజశేఖర్, బాబు, ప్రవీణ్, శివ, యూత్ సభ్యులు ఉత్సవ కమిటీ సభ్యుల తో కలిసి మియాపూర్ డివిజన్ పరిధిలోని స్థానిక ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పోరాటం నీళ్లు, నిధులు, నియామకాల కోసం

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం
ఎందరో ప్రాణ త్యాగాలు చేశారు
తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలు
అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి అంకితం
తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా
గ్రూప్ వన్ పరీక్షలను భర్తీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే
టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 28 (ప్రభాత సూర్య) :**ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పోరాటం జరిగిందే నీళ్లు నిధులు నియామకాల కోసం. అలా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎందరో ప్రాణ త్యాగాలు చేస్తే వచ్చిన రాష్ట్రంలో పది ఏండ్లు విచ్చలవిడి అధికారం అనుభవించి కేవలం తన కుటుంబం, తన వర్గం కోసం నీళ్ల దోపిడీ, నిధుల దోపిడీ, నియామకాల దోపిడీ చేసి ఇతరులకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా జీవితాలు ప్రాణాలతో ఆటలు ఆడి వందలాది మంది విద్యార్థులు నిరుద్యోగ యువత ప్రాణాలు తీసుకున్న పాపిష్టి కేసీఆర్ పాలన నుండి విముక్తి ఇప్పించి తెలంగాణ రాష్ట్ర ప్రజల స్వరాష్ట్ర కళలను సాకారం చేస్తూ తెలంగాణ చరిత్రలో తొలిసారిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రత్యక్ష నిదర్శనం కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని ఫతేనగర్ డివిజన్ కు చెందిన ప్రభాకర్ రెడ్డి నగర్లోని పూజారి లింగయ్య యాదవ్ పుత్రిక కుమారి శ్రావణి గ్రూప్ వన్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి గ్రేడ్ 2 కమిషనర్ గా తెలంగాణ



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులు ప్రజలతో కలిసి ఆమె నివాసానికి వెళ్లి ఆమెకు అభినందనలు తెలియజేస్తూ ఆమెను ప్రత్యేకంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు బడుగు, బలహీన వర్గాలకు సామాజిక న్యాయంతో పాటు విద్యా, వైద్యం అలాగే ఉద్యోగ అవకాశాలు కలిపిస్తూ సామాజిక ఆర్థిక ఆరోగ్య భద్రతకు సముచిత స్థానం కలిపిస్తుందని కొనియాడారు. లక్ష్మయ్య, బాకీ తదితరులు పాల్గొన్నారు.ర

# సంస్కృతి సంప్రదాయాలు ప్రతీక బతుకమ్మ

టీఎన్జీవో అధ్యక్షులు నాగిళ్ళ మురళి

**నల్గొండ సెప్టెంబర్ 28 ప్రభాత సూర్య** నల్గొండ పట్టణం ఎన్జీ కళాశాల మైదానంలో టీఎన్జీవో అధ్యక్షులు నాగిళ్ళ మురళి, ప్రధాన కార్యదర్శి శేఖర్ రెడ్డి గారుల ఆధ్వర్యంలో ఆదివారం బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా టీఎన్జీవో అధ్యక్షులు నాగిళ్ళ మురళి టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి శేఖర్ రెడ్డి లు మాట్లాడారు తెలంగాణ మహిళల ఆత్మీయత ఆధ్యాత్మికత సాంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రత్యేక నిలుస్తుందని అన్నారు పకృతిని దైవంగా పూజించి పండుగ బతుకమ్మ నిలుస్తుంది ఇలాంటి పనులు నిర్వహించడం ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు తెలుపవచ్చు అని తెలిపారు. మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడి



పాటలు పాడి బతుకమ్మ పండుగ సంబరాలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, వెంకటరామిరెడ్డి, బాలకృష్ణ శ్రీనివాసు భాస్కర్ సైదులు, రమ్య సుధా, శైలజ వివిధ శాఖల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ఘనంగా విజయ దశమి ఉత్సవం..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** సమాజ నిర్మాణంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కీలక పాత్ర పోషిస్తుంది సౌభాగ్య నంద నాద ప్రసాద్ రావు గురుస్వామి అన్నారు. ఇందులో పాలు పంచు కుంటున్న స్వయం సేవకులకు అభినందనలు తెలిపారు. మియాపూర్ దీప్తి శ్రీనగర్ అయ్యప్ప స్వామి ఆలయం, పి జె అర్ ఎంక్లెవ్ రోడ్ లో ఏర్పాటుచేసిన విజయదశమి ఉత్సవంలో సౌభాగ్య నందనాద ప్రసాద్ రావు గురుస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆదివారం ఉదయం ఆత్మీయ వాతావరణం లో జరిగిన ఈ పాల్గొన్నారు సంఘ్ కార్య శతాబ్ది ఉత్సవాలలో భాగంగా దీనిని ఏర్పాటు చేశారు పూర్తి గనవేష్( యూని ఫామ్ ) తో వచ్చిన స్వయం సేవకులతో ప్రాంగణం కలకలలాడింది ప్రజల ఐక్యత కోసం, దేశం కోసం, భరతభూమి కోసం, హిందూ ధర్మం కోసం, కుల వర్ణాలను, ఏకం చేసి ఈ దేశ ప్రజలను ఒకే గొడుగు కిందికి తీసుకువచ్చిన ఏకైక సంస్థ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 1925లో స్థాపించబడిన ఈ సంస్థ 100వ విజయదశమి ఉత్సవాలలో భాగంగా దీప్తి శ్రీనగర్ వాసులు మాతృమూర్తులు, కుటుంబ సభ్యులతో సహా తరలివచ్చారు. విజయదశమి స్ఫూర్తిని దీప్తి శ్రీనగర్ వాసులు కుటుంబంతో సహా పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్త గా ఆర్ఎస్ఎస్ కూకట్ పల్లి జిల్లా కార్యవాహ అల్లాడి శ్రీనివాస్ విచ్చేశారు 1925లో మొదలైన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 100 సంవత్సరా లుగాసమాజ నిర్మాణంలో పాలు పంచుకున్నది అని సోదాహరణంగా వివరించారు పంచ పరివర్తన ద్వారా సమాజంలో గొప్ప మార్పులు తీసుకుని రావచ్చని ఆయన సూచించారు.

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

పట్వారి శశిధర్ ఆధ్వర్యంలో ఘనంగా వెన్నెముద్దల బతుకమ్మ వేడుక సంబరాలు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 28 (ప్రభాత సూర్య) :**తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతిక అని కార్పొరేషన్ చైర్మన్ లు జెరిపాటి జైపాల్, మెట్టు సాయి కుమార్, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ లు అన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారి శశిధర్ ఆధ్వర్యంలో ఎల్లమ్మ బండ జన్మభూమి కాలనీలో ఏర్పాటు చేసిన వెన్నెముద్దల బతుకమ్మ వేడుక అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారు మాట్లాడుతూ తిరొక్క పూలతో బతుకమ్మను తీర్చిదిద్ది ఇంటిల్లిపాది సంబరంగా జరుపుకునే ప్రకృతి పండుగని, రకరకాల పూలతో ఈ తొమ్మిది రోజులపాటు ముస్తాబయ్యే బతుకమ్మ సాక్షాత్తు అమ్మవారి స్వరూపమేనని అన్నారు. వందల ఏళ్ల నుంచి మన ఆడబిడ్డలు ఘనంగా జరుపుకుంటున్న బతుకమ్మ పండుగను తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుండి ఓ వేడుకగా జరుపుకుంటున్నామని అన్నారు. ప్రతి ఏడాది మహిళలంతా ఒక దగ్గర కలిసి ఉత్సాహంగా జరుపుకునే బతుకమ్మ పండుగను జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వెన్నెల ముద్ద బతుకమ్మ పండుగను విజయవంతం చేశారు.

## దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా గణేష్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 28 (ప్రభాత సూర్య) :** శేరిలింగంపల్లి నియోజక వర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోగల దత్తాత్రేయ కాలనీలోని యాదగిరి శ్రవణ్ మిత్రబృందం ఏర్పాటుచేసిన దుర్గామాత మండపాన్ని దేవి నవరాత్రుల భాగంగా అమ్మవారిని బోయ కిషన్ దుర్గేష్ తోఫాటు జిల్లా గణేష్ నేత దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండప నిర్వాహకులు వారిని ఘనంగా సత్కరించారు. తదనంతరం వారి చేతుల అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ అమ్మవారి కృపతో ప్రజలందరికీ శుభాలు, విజయాలు కలగాలని తెలంగాణ ప్రాంతంలో దేవి నవరాత్రులతో ఫాటు మహిళలు అందరూ తీరొక్క పూలతో బతుకమ్మ సంబరాలు జరపటం అనవాహితి అని నేడు జరుపుకునే సద్దుల బతుకమ్మ పండుగకు వారందరి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భవానిలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శక్తికి రూపం దుర్గామాత స్వరూపం

అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎర్రబెల్లి సతీష్ రావు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 28 (ప్రభాత సూర్య) :**దుర్గా దేవి నవ రాత్రుల సందర్భంగా శేరిలింగంపల్లి నియోజికవర్గం, డివిజన్ ఆల్విన్ కాలనీ వి.పి నగర్ లోని టీం బ్రదర్స్ యూత్ ఆధ్వర్యంలో, ధాతాత్రేయ కాలనీ లోని దేవి ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో, దేవి నవరాత్రి ఉత్సవ్ కమిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా మాత మండపాలలో ఎర్రబెల్లి సతీష్ రావు ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మండప నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆయా దేవి ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ కి మద్దతుగా మారబోయిన రవి యాదవ్....



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :**శేరిలింగంపల్లిలోఎచ్ సి యూ డిపో ఎదురగా ఉన్న ఆటో యూనియన్ కార్మికులు బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇస్తూ మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో ఆటో యూనియన్ లోని ఆటోలన్నిటికీ దసరా పండుగ పోస్టర్ ను మారబోయిన రవి యాదవ్ చేతుల మీదుగా అతికించి దసరా పండగ పోస్టర్ను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ఆటో కార్మికులకు పథకాలు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా ఆటో కార్మికులను మోసం చేస్తుంది, కావున ఆటో కార్మికులందరికీ న్యాయం చేయడానికి, వారి యొక్క కష్టసుఖాలను బిఆర్ఎస్ నాయకత్వం ముందుండి చూస్తుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ లీడర్ వేముల మారన్న, పరశురాముడు యాదవ్, సజుభాయ్, సైదులు, ఎల్ల స్వామి, శామప్ప, కే.ఎన్.రాములు, ప్రభాకర్ గౌడ్, గడ్డం శ్రినివాస్, శంకర్, కొండకల్ శ్రినివాస్, మల్లేష్ ముదిరాజ్, బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రద్దయిన ఇంటి నంబర్ తో రిజిస్ట్రేషనెలా?!

**మంచిర్యాల :** చెన్నూర్ పట్టణంలోని భూమిపై కన్నేసిన ఓ కాంగ్రెస్ లీడర్ అక్రమాలకు తెరలేపాడు. ఫేక్ ఇంటి నంబర్‌తో ఆ స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించి కాజేయాలని చూడగా, బాధితుడు కలెక్టర్‌ను ఆశ్రయించడంతో అసలు బాగోతం బయటపడింది. ఈ విషయ మై విచారణ చేపట్టిన అధికారులు అసలు అక్కడ ఇల్లే లేదని, అక్రమంగా ఇంటి నంబర్ పొందారని నిర్ధారించి, ఆపై ఆన్‌లైన్ నుంచి ఆ ఇంటి నంబర్‌ను తొలగించారు. ఇంత వరకు బాగానే ఉన్నా సదరు 'హస్తం' నేత క్యాన్సల్ చేసిన అదే ఇంటి నంబర్‌తో మరో డాక్యుమెంట్ చేయించగా, ఇక ఏం చేయాలో తోచక బాధితుడు న్యాయం కోసం ప్రాధేయపడుతున్నాడు.



**ఇంటి నంబర్ తొలగించినా..**

మంచిర్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలపై గతవారం 'నమస్తే తెలంగాణ' లో 'రూ.40 వేలిస్తే.. ఏ ప్లాటైనా రిజిస్ట్రేషన్' శీర్షికన కథనం ప్రచురితమైంది. ఆ వార్త చూసిన చెన్నూర్‌కు చెందిన ఓ బాధితుడు తనకు న్యాయం జరుగుతుందన్న ఉద్దేశంతో 'నమస్తే తెలంగాణ'ను ఆశ్రయించా డు. ఇటీవల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగిన పొరపాటు గురించి వివరించాడు. కలెక్టర్ ఆదేశాలతో రద్దు చేయబడి, ఆన్‌లైన్ నుంచి తొలగించబడిన ఇం టి నంబర్‌ను ఆధారంగా చేసుకొని సబ్ రిజిస్ట్రార్ డా క్యుమెంట్ చేయడంతో ఇబ్బందులు పడుతున్నానని.. తనకు న్యాయం చేయాల్సిన అధికారులే.. అక్రమార్కులు, అధికార పార్టీ నాయకులతో కలిసి తనను మానసిక క్షోభకు గురిచేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఇంటి నంబర్‌తో డాక్యుమెంట్ చేసేటప్పుడే ఆ ఇంటి నంబర్ ఆన్‌లైన్‌లో ఉందా.. లేదా.. అసలు అక్కడ ఇల్లు ఉందా.. దానికి సంబంధించిన ఫొటోలు ఏమైనా ఉన్నాయా.. అని చెక్ చేయకుండా సబ్‌రిజిస్ట్రార్ హద్దుల సవరణ చేస్తూ డాక్యుమెంట్ చే యడంతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారంటున్నా డు. అసలు ఏం జరిగిందో ఆయన కథనం ప్రకారం..

**కన్నేసిన కాంగ్రెస్ లీడర్..**

చెన్నూర్ అంబేద్కర్ కాలనీలో సర్వే నంబర్ 992/ఏ/1బీ1/2 లో బాసింగాల సాయి జయంత్, తండ్రి భద్రయ్య(బాధితుడు) 435.55 చదరపు గజాల భూమిని బొడ్ల శ్రీరాములు అనే వ్యక్తి వద్ద కొనుగోలు చేశాడు. కాగా, ఈ భూమిపై కన్నేసిన ఓ కాంగ్రెస్ పార్టీ లీడర్.. బొడ్ల సత్యనారాయణ అనే వ్యక్తిని రంగంలోకి దింపాడు. ఎలాంటి డాక్యుమెంట్లు లేనప్పటికీ.. ఈ భూమిలో ఇల్లు ఉన్నట్లు చెన్నూర్ మున్సిపాలిటీ నుంచి ఓ ఫేక్ ఇంటి నంబర్ తెచ్చుకొని దాని ఆధారంగా బొడ్ల సత్యనారాయణ పేరుమీదకు భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. అనంతరం దాని ఆధారంగా సదరు వ్యక్తి నుంచి తనకు ఆ భూమిని విక్రయిస్తున్నట్లు ఆ కాంగ్రెస్ లీడర్ మరో డాక్యుమెంట్ తయారు చేశాడు. ఆపై నేరుగా రంగంలోకి దిగి ఈ భూమి తనదేనంటూ.. ఇక్కడికి నుంచి వెళ్లిపోవాలంటూ హుకుం జారీ చేశాడు. దీంతో ఏం జరిగిందా అని బాధితుడు ఆరా తీశాడు. లేని ఇల్లును ఉన్నట్లుగా చూపించి, ఇంటి నంబర్‌తో రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు నిర్ధారించుకొని మున్సిపాలిటీలో దరఖాస్తు చేశారు. బొడ్ల సత్యనారాయణకు జారీ చేసిన ఇంటి నంబర్ 7-15/1ఏ ఎక్కడ ఉందో చూపించాలని, ఆ ఇల్లు ఉన్న స్థలానికి సంబంధించి యాజమాని సమర్పించిన భూమి హక్కు పత్రాలు కావాలని మున్సిపాలిటీకి బాధితుడు దరఖాస్తు చేసుకున్నాడు. అక్కడ ఎలాంటి పేపర్లు లేవని, తప్పుదోవ పట్టించి ఫేక్ ఇంటి నంబర్ తీసుకున్నారని మున్సిపాలిటీవారు చెప్పడంతో వెంటనే పోలీసులను ఆశ్రయించాడు. దీంతో పోలీసులు సత్యనారాయణను పిలిపించి మీ దగ్గర ఏ పేపర్లు ఉన్నాయో తీసుకురమ్మని అడిగారు. దానికి సదరు వ్యక్తి.. తప్పు జరిగింది.. ఓ కాంగ్రెస్ లీడర్ రూ.80 వేలిస్తే ఇంటి నంబర్ తీసుకొని, దానితో రిజిస్ట్రేషన్ చేసుకున్నాను. నాకు అక్కడ ఎలాంటి భూమి లేదంటూ నిజం ఒప్పుకున్నాడు. ఈ వీడియో రికార్డు సైతం పోలీసుల దగ్గర ఉంది. దీంతో పోలీసుల సూచన మేరకు సత్యనారాయణ మున్సిపాలిటీకి పోయి నాకు ఇల్లు లేదు, ఏం లేదు ఇంటి నంబర్ క్యాన్సల్ చేయమని స్వయంగా మున్సిపల్ కమిషనర్‌కు దరఖాస్తు పెట్టుకున్నాడు.

**కలెక్టర్ ఆదేశాలతో కదిలిన అధికారులు.. చేతులు ఎత్తేసిన సబ్ రిజిస్ట్రార్..**

అధికార పార్టీ నాయకుడి ఒత్తిడితోనో.. మరే కారణంతోనో తెలియదు కానీ మున్సిపాల్ అధికారులు పట్టించుకోకపోవడంతో బాధితుడు నేరుగా కలెక్టర్ కు మార్ దీపక్‌ను కలిసి ఫిర్యాదు చేశాడు. వెంటనే స్పం దించిన కలెక్టర్ ఎంక్వైరీ చేసి, చర్యలు తీసుకోవాలం టూ మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఈ మే రకు ఈ ఏడాది మార్చిలో మున్సిపల్ అధికారులు స్వ యంగా వెళ్లి ఎంక్వైరీ చేశారు. అక్కడ ఎలాంటి ఇల్లు లేదని, అక్రమంగా ఇంటి నంబర్ పొందారని గుర్తించి ఇంటి నంబర్‌ను రద్దు చేయడంతో పాటు ఆన్‌లైన్ నుంచి తొలగించారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నా.. మార్చిలో మున్సిపల్ అధికారులు క్యాన్సల్ చేసిన అదే ఇంటి నంబర్‌తో బొడ్ల సత్యనారాయణ హద్దులు మారుస్తూ .. మేలో మరోసారి సదరు కాంగ్రెస్ నాయకుడికి మరో డాక్యుమెంట్ చేయించారు. దీంతో కథ మళ్లీ మొదటికి వచ్చింది. విషయం తెలుసుకున్న బా ధితుడు భద్రయ్య సబ్ రిజిస్ట్రార్ దగ్గరకు వచ్చాడు. క్యాన్సలైన ఇంటి నంబర్‌తో డాక్యుమెంట్ ఎలా చేశారని ప్రశ్నించాడు. ఈ విషయం తమకు తెలియదని సబ్‌రిజిస్ట్రార్ చెప్పడంతో ఇంటి నంబర్ మార్చిలో ర ద్దు అయ్యింది. దాని ఆధారంగా మీరు మేలో చేసిన రిజిస్ట్రేషన్ చెల్లదు. కలెక్టర్ ఆదేశాలతో సమస్య పరిష్కారమైతే.. ఆ విషయాన్ని మీ దగ్గర దాచి.. తప్పుదోవ పట్టించిన సత్యనారాయణ, సదరు కాంగ్రెస్ నా యకుడిపై చర్యలు తీసుకోండి. ఆ డాక్యుమెంట్‌ను ర ద్దు చేయండి.. అంటూ సబ్ రిజిస్ట్రార్‌ను బాధితుడు కోరాడు. దీనికి సబ్ రిజిస్ట్రార్ డాక్యుమెంట్‌ను క్యా న్సల్ చేసే అధికారం తనకు లేదని, ఏమైనా ఉంటే కో ర్టు నుంచి తెచ్చుకోవాలంటూ చేతులు ఎత్తేశారంటూ బాధితుడు వాపోతున్నాడు. ఎవరు చేసిన తప్పుకు.. ఎవరు కోర్టుకెళ్లాలి. కలెక్టర్ డైరెక్షన్ ఇచ్చినా అధికారులు ఇలా వ్యవహరించడం ఏమిటని.. ఇంకా ఎన్ని రోజులు కొట్లాడాలంటూ బాధితుడు వాపోతున్నాడు.

**పట్టించుకోని పోలీసులు..**

ఈ వ్యవహారం ముందు నుంచి పోలీసులకు తెలు సు. ఈ మేరకు బొడ్ల సత్యనారాయణపై ఎఫ్ఐఆర్ సై తం చేశారు. కానీ, అక్రమార్కుల నుంచి బాధితుడి భూమికి రక్షణ కల్పించడంతో మాత్రం జాప్యం చేస్తున్నారు. తనకు ఇక్కడ ఎలాంటి భూమి లేదని గతం లో పోలీసుల ముందే సత్యనారాయణ నిజం ఒప్పుకున్నాడు. స్వయంగా ఆయనే వెళ్లి మున్సిపాలిటీలో ఈ మేరకు దరఖాస్తు కూడా ఇచ్చాడు. కానీ, ప్రస్తు తం చేసుకున్న హద్దుల సవరణ డాక్యుమెంట్ ఆధారంగా మరోసారి భూమిలోకి వచ్చారంటూ బాధితు డు వాపోతున్నాడు. పదుల మందిని వెంటబెట్టుకొని వచ్చి భూమిని ఆక్రమించే ప్రయత్నాలు చేస్తున్నారం టూ ఆరోపిసున్నాడు. ఈ విషయం తెలిసీ కూడా పో లీసులు పట్టించుకో వడం లేదంటున్నాడు. తన భూ మిపై కన్నేసిన కాంగ్రెస్ నాయకుడు మంత్రి వివేక్‌తో సన్నిహితంగా తిరుగుతూ అధికారులను గుప్పిట్లో పెట్టుకున్నాడని ఆరోపిస్తున్నారు. మంత్రి వివేక్ ఇలాంటి వారిని పక్కనపెట్టుకొని, నాలాంటి మ ధ్య తరగతి వ్యక్తులను ఇబ్బందులు గురి చే స్తుంటే ఏం చేయాలో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఇప్పటికైనా మంత్రి వివేక్, కలెక్టర్ జోక్యం చేసుకొని తప్పుడు రిజిస్ట్రేషన్‌కు కారకులపై చర్యలు తీసుకోవడంతో పాటు, తన భూమిని తనకు అప్పగించాలంటూ బాధితుడు ప్రాధేయపడుతున్నారు. దీనిపై అ ధికారులు ఎలా స్పం దిస్తారన్నది వేచి చూడాల్సి ఉంది.

# ఆఫీసర్స్ కాలనీ అభివృద్ధిలో భాగంగా సిసి రోడ్ల నిర్మాణం కొరకు 34 లక్షల నిధులు మంజూరు

**ఎల్బీనగర్ :** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఆఫీసర్స్ కాలనీ లో నూతన సిసి రోడ్ల నిర్మాణం కొరకు 34, లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించినందుకు కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం కోసం 34 లక్షలు నిధులు మంజూరు చేయించినందుకు కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది అలాగే కాలనీలో త్రాగునీటి సమస్య, దోమల బెడద ఎక్కువగా ఉందని కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడం జరిగింది స్పందించిన కార్పొరేటర్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేయడం జరిగింది మరియు ఒకటి ఒకటిగా కాలనీలోని ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని కాలనీ వాసులకు హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బాలాజీ వైస్ ప్రెసిడెంట్ వెంకట్ బెజవాడ, పవిత్ర జనరల్ సెక్రటరీ మహేష్ గుప్తా, జాయింట్ సెక్రటరీ యాదగిరి, డ్యాప్యూటీ జనరల్ సెక్రటరీ రాజశేఖర్, కోశాధికారి రఘుపతి రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రామ్ మోహన్, మోహన్ రెడ్డి,రాంచందర్ నాయుడు,శ్యామ్ లాల్,వీరస్వామి,ఎన్ఎన్వి శ్రీనివాస్ రమేష్ నాయుడు డి.యమ్.శ్రీనివాస్,బచ్చు శ్రీనివాస్, రమేష్, జలందర్ రెడ్డి కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు



# దసరా పండుగను పురస్కరించుకుని పారిశుద్ధ కార్మికులకు దుస్తుల పంపిణీ

**పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఊట్ల చంద్ర రెడ్డి**

**కూకట్ పల్లి :** శేరిలింగంపల్లి నియోజక వర్గం, కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ కు చెందిన పలువురు పారిశుద్ధ కార్మికులకు ఆదివారం వెల్ఫేర్ అసోసియేషన్, ఆలయ కమిటీ సంయుక్తంగా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి హాజరై దసరా పండుగను పురస్కరించుకొని పారిశుద్ధ కార్మికులకు దుస్తులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో పండగలను నిర్వహించాలంటూ మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు, అదే విధంగా డివిజన్ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నర్సింలు ముదిరాజ్, ఆలయ కమిటీ చైర్మన్ పేర్ని ధర్మారావు, సలహాదారులు అనంత రాములు, ఆలయ కమిటీ అధ్యక్షులు ఆడెపు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, కోశాధికారి శంకర్ రెడ్డి, సభ్యులు తాటి కిరణ్, చంద్రయ్య, వెంకటేష్ చారి, మహేందర్ రెడ్డి, మల్లికార్జున్, లక్ష్మీ, శ్రీలత, సులోచన తదితరులు పాల్గొన్నారు.



## పంచమ దశదిన కార్యక్రమంలో పాల్గొన్న

కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 28( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన అబ్బన గొని ముఖేష్ పంచమ దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ,మారగోని శంకర్ గౌడ్, బద్దుల మురళి, పెద్దగోని కృష్ణ గౌడ్, బల్గూరి శివ,బల్గురి నవీన్, రేవన పెల్లి గోపాల్, పెద్దగోని గిరి గౌడ్, పెద్దగోని నరేష్, కొంశెట్టి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

## దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్**

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** చంపాపేట్ డివిజన్ లోని మాధవ నగర్ కాలనీ లో దేవీ నవరాత్రుల సందర్భంగా జై భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏడవ రోజు పూజా కార్యక్రమంలో చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ మరియు అమల దం పతుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహిం చినారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఈ నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని దేశం రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో తుమ్మలూరు మాజీ సర్పంచ్ మద్ది సురేఖ అమలా ముదిరాజ్ పద్మమ్మ మరియు కార్తీక్ ముదిరాజ్ దీపక్ ముదిరాజ్ చైతన్య రెడ్డి సాయి రెడ్డి కిరణ్ యాదవ్ రంజిత్ గుప్తా అర్జున్ భావేష్ కుమార్ గోలు వంశీ మొదలగువారు పాల్గొని పూజలు నిర్వహించినారు

## శక్తి ఆరాధన ద్వారా భయం తొలగుతుంది... అమ్మవారి ఆరాధనతో ధైర్యం పెరుగుతుంది : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ :** కొంపల్లి మున్సిపాలిటీ పరిధి సాయి కృపా అపార్ట్మెంట్ లో ఏర్పాటుచేసిన దుర్గామాత నవరాత్రి వేడుకల కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....శక్తి ఆరాధన ద్వారా భయం తొలగుతుంది... అమ్మవారి ఆరాధనతో ధైర్యం పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ కౌన్సిలర్ పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్, వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, నాయకులు ఎండీ.ఖాదర్ (షన్ను భాయ్), భూలక్ష్మణ్, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

**కుత్బుల్లాపూర్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ (జన్నరం) బి ఆర్ ఎస్ 19 వార్డ్ ప్రెసిడెంట్ సోమరాజు మరియు బీజేపీ పార్టీ నుండి సుమారు 100 మంది కార్యకర్తలు ఎస్సీ సెల్ కన్వీనర్ సాల్మన్ రాజు, బాలరాజ్, కమలమ్మ, వెంకటష్, రాజు ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమని అన్నారు..ఆదేవింధంగా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమ లు చేస్తూ వస్తుందని, తెలిపారు. ప్రతి తెల్ల కార్డుదారునికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ కార్డుల పంపిణీ, ఏ ప్రభుత్వం చేయని పనిని ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. కాలనీ సంక్షేమ అభివృద్ధి లో తాను ఎల్లప్పుడు ముందు ఉంటానని హన్మంతన్న తెలియచేసారు. ఈ కార్యక్రమంలో బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ మైసీ శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల్ల సంజీవ రెడ్డి , 126 డివిజన్ అధ్యక్షులు గణేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి అర్హులైన ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి: బిఆర్ఎస్ నాయకులు

**కుత్బుల్లాపూర్ :** 131 - కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మా నగర్ ఫేజ్ - 2 కి చెందిన ఎడ్విన్ పింటో (46), 125 - గాజుల రామారం డివిజన్ అంబేద్కర్ నగర్ లో నివాసం ఉండే జెంగలి బేతమ్మ భర్త నాగేష్ (38) లు అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి జెంగలి బేతమ్మ కు (2,40,000/- రూపాయలు), ఎడ్విన్ పింటో కి (60,000/- రూపాయలు) విలువ గల ఎల్వోసీ చెక్కును మంజూరు చేయించగా ఆయా డివిజన్ లకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారుల కుటుంబసభ్యులకు ఎల్ఓసి చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కుత్బుల్లాపూర్ ప్రజల ఆరోగ్య ధీమా, మా నాయకులు, కుత్బుల్లాపూర్ ప్రజల సంక్షేమ ప్రదాత, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అన్నారు. ఆరోగ్యం బాగోలేక మెరుగైన చికిత్సకై ఎదురుచూస్తున్న ప్రతి ఒక్క నిరుపేద లబ్ధిదారుడు ఈ ఎల్ఓసి సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు నవాబ్ భాయ్, కస్తూరి బాల్ రాజ్, సుంకరి చందు, శివ నాయక్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వదేశీకి దన్ను!



న్యూఢిల్లీ

అమెరికా సుంకాల వేళ.. స్వదేశీ ఉత్పత్తులే కొనాలని ప్రధాని మోదీ మరోసారి దేశ ప్రజలకు పిలుపిచ్చారు. గాంధీ జయంతి (అక్టోబరు 2) నాడు ప్రతి ఒక్కరూ ఖాదీ వస్త్రాలు కొనుగోలు చేయాలని కోరారు. ఇవి దేశీయ ఉత్పత్తులని సగర్వంగా చెబుతూ.. సోషల్ మీడియాలో పోస్టు చేయాలని విజ్ఞప్తి చేశారు. దానికి 'స్థానిక ఉత్పత్తులకే ప్రాధాన్యం (వోకల్ ఫర్ లోకల్)' అనే హాస్టాగ్ జోడించాలన్నారు. ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించి ఈ విజయదశమితో వందేళ్లవుతున్న సందర్భంగా ఆ సంస్థపై ప్రశంసలు కురిపించారు. క్రమశిక్షణ, నిస్వార్థ సేవే సంఘ్ బలమని తెలిపారు. ఆదివారం ఆకాశవాణిలో ప్రసారమైన 'మన్ కీ బాత్' 126వ సంచికలో ప్రధాని ప్రసంగించారు. స్వాతంత్ర్యానంతరం ఖాదీ ఉత్పత్తుల కొనుగోలు వెలవెలబోయిందని.. గత 11 ఏళ్లలో తన పాలనలో దేశమంతా ఖాదీకి ఆకర్షితమవుతోందని తెలిపారు. చేనేత, హస్తకళల రంగాల్లో కూడా గుణాత్మక మార్పులు వస్తున్నాయని చెప్పారు.

**సంఘ్ అసాధారణ ప్రయాణం..**

స్వయంగా ఆర్ఎస్ఎస్ ప్రచారక్ అయిన మోదీ.. దసరాకు ఆర్ఎస్ఎస్ ఏర్పాటై నూరేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఆ సంస్థను శతధా కొనియాడారు. సంఘ్ కార్యకర్తలకు 'దేశమే ఫస్ట్' అని స్పష్టంచేశారు. 'మేధో బానిసత్వం నుంచి దేశాన్ని విముక్తి చేసేందుకు 1925లో విజయదశమినాడు కేశవ్ బలిరాం హెడ్గేవార్ ఆర్ఎస్ఎసను నెలకొల్పారు. వందేళ్లుగా సంఘ్ జాతి సేవలో అవిశ్రాంతంగా నిమగ్నమైంది' అని తెలిపారు. ఆర్ఎస్ఎస్ ప్రస్తుత చీఫ్ సర్‌సంఘచాలక్ భాగవత్ నాయకత్వాన్ని ప్రధాని కొనియాడారు.

**నేవీ అధికారిణులకు ప్రత్యేక ప్రశంస**

మన్ కీ బాత్ ప్రసంగం సందర్భంగా ప్రధాని భారత నౌకాదళానికి చెందిన ఇద్దరు మహిళా అధికారులతో ప్రత్యేకంగా సంభాషించారు. లెఫ్టినెంట్ కమాండర్లు దిల్‌నా,రూప.. ప్రపంచ ప్రదక్షిణ నిమిత్తం 'నావికా సాగర్ పరిక్రమ'లో పాలుపంచుకోవడం ద్వారా నిజమైన ధైర్యసాహసాలను, మొక్కవోని సంకల్పాన్ని ప్రదర్శించారని కొనియాడారు. ఐఎన్ఎస్‌వీ 'తరిణి' నౌకలో వారి పరిక్రమ యాత్ర గత ఏడాది అక్టోబరు 2న గోవాలోని నేవల్ ఓషన్ సెయిలింగ్ నోడ్ నుంచి ప్రారంభమైంది. నాలుగు ఖండాలు, మూడు మహాసముద్రాలు, మూడు ద్వీపకల్పాలు, ప్రతికూల వాతావరణం, సవాళ్ల నడుమ 50 వేల కిలోమీటర్ల దూరం ప్రయాణించి ఈ ఏడాది మే 29న తిరిగి గోవా తీరానికి చేరుకున్నారు.

**భగత్ సింగ్, లతా మంగేష్కర్‌లకు నివాళి..**

స్వాతంత్ర్య సమర యోధుడు భగత్ సింగ్ భారతరత్న, ప్రముఖ గాయని లతా మంగేష్కర్ ల జయంతి సందర్భంగా ప్రధాని మోదీ వారికి శ్రద్ధాంజలి ఘటించారు. దేశ స్వాతంత్ర్యం కోసం భగత్ సింగ్ ఉరికంబం ఎక్కారని..దానికి ముందు ఆయన ఆంగ్లేయులకు లేఖ రాశారని అన్నారు. ఇందులో తమను ఉరి కంబాలకు బదులు తూటాలతో చంపాలని భగత్‌సింగ్ కోరినట్లు తెలిపారు. ఆ లేఖ ఆయన సాహసానికి నిదర్శనమని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో భగత్ సింగ్ ఎప్పుడూ ముందుండే వారన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని యువతకు సూచించారు. ప్రముఖ గాయని లతా మంగేష్కర్ పాడిన దేశభక్తి గీతాలు ప్రజలపై తీవ్ర ప్రభావాన్ని చూపాయన్నారు. భారతీయ సంస్కృతి, సంగీతంపై ఆసక్తి ఉన్న ఎవరైనా ఆమె పాటలను విని మంత్రముగ్ధులైపోతారని కొనియాడారు.

**ఛత్ పూజకు యునెస్కో గుర్తింపు: ప్రధాని మోదీ**

ప్రధాని నరేంద్ర మోదీ ఈరోజు (సెప్టెంబర్ 28) తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 126వ ఎపిసోడ్‌లో ప్రసంగించారు. ముందుగా ఆయన స్వాంతత్ర్య సమరయోధుడు భగత్ సింగ్‌కు నివాళు లర్పించారు. భగత్ సింగ్ ప్రతి భారతీయునికి, ముఖ్యంగా దేశంలోని యువతకు స్ఫూర్తిదాయకుడని అన్నారు. ఉరి తీయడానికి ముందు భగత్ సింగ్.. బ్రిటిష్ వారికి ఒక లేఖ రాశారు. 'నన్ను, నా సహచరులను యుద్ధ ఖైదీలుగా చూడాలని నేను కోరుకుంటున్నాను. అందుకే ఉరితీయడంతో కాకుండా నేరుగా కాల్చి చంపడం ద్వారా మా ప్రాణాలను తీయాలి' అని ఆయన కోరారని ప్రధాని మోదీ గుర్తు చేశారు. లతా మంగేష్కర్ జయంతి కూడా ఈ రోజే కావడంతో ప్రధానమంత్రి ఆమెను స్మరించుకున్నారు. ఆమె పాడిన దేశభక్తి గీతాలు ప్రజలపై తీవ్ర ప్రభావాన్ని చూపాయని అన్నారు. లతా దీదీకి హృదయపూర్వక నివాళి అర్పిస్తున్నానని పేర్కొన్నారు. ఆమె ప్రతి సంవత్సరం తప్పకుండా నాకు రాఖీ పంపేదని ?ప్రధాని పేర్కొన్నారు. ఇదే కార్యక్రమంలో ప్రధాని మోదీ లెఫ్టినెంట్ కమాండర్ దిల్నా, లెఫ్టినెంట్ కమాండర్ రూపతో సంభాషించారు. ఈ ఇద్దరు ధైర్యవంతులైన అధికారులను ప్రజలకు పరిచయం చేయాలనుకుంటున్నానని అన్నారు. ఛత్ పూజను యునెస్కో సాంస్కృతిక వారసత్వ జాబితాలో చేర్చడానికి భారత ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రధానమంత్రి మోదీ తెలిపారు. ఛత్ పూజ సూర్య దేవునికి సంబంధించిన పూజ. భక్తులు అస్తమించే సూర్యుని ముందు ప్రార్థనలు చేస్తారని ప్రధాని వివరించారు. ఈ పండుగ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతోందన్నారు. ఛత్ పూజ దీపావళి తర్వాత వచ్చే ముఖ్యమైన పండుగ. భారత ప్రభుత్వం చేసిన ప్రయత్నాల కారణంగా, కోల్‌కతా దుర్గా పూజ కూడా యునెస్కో జాబితాలో భాగమైంది. మన సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రపంచవ్యాప్త గుర్తింపు లభిస్తే, ప్రపంచం కూడా వాటి గురించి తెలుసుకుంటుందని మోదీ పేర్కొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న కొన్ని ఖాదీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలను కోరారు. గత 11 ఏళ్లలో దేశ ప్రజలలో ఖాదీపై ఆకర్షణ గణనీయంగా పెరిగిందన్నారు. మన చేనేత, హస్తకళల రంగం కూడా గణనీయమైన మార్పులను చూస్తోందన్నారు. ఇదే కార్యక్రమంలో 100 ఏళ్ల ఆర్ఎస్ఎస్ స్ఫూర్తిదాయక ప్రయాణాన్ని ప్రధానమంత్రి మోదీ ప్రశంసించారు. త్యాగం, సేవా స్ఫూర్తి, క్రమశిక్షణ సంఘ్‌కున్న నిజమైన బలమని ప్రధాని అన్నారు. లక్షలాది మంది స్వచ్ఛంద సేవకులు తమ ప్రతి ప్రయత్నంలో దేశం ముందు అనే స్ఫూర్తితో ముందడుగు వేస్తారని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# కల్లోల కరూర్!



చెన్నై

చెల్లాచెదురుగా పడి ఉన్న చెప్పులు.. చిరిగిన పార్టీ జెండాలు.. విరిగిన స్తంభాలు.. నలిగిపోయిన మంచినీటి బాటిళ్లు.. తమిళనాట కరూర్‌లోని వేలుచ్చామిపురం ప్రాంతంలో ఆదివారం నెలకొన్న పరిస్థితి ఇది. సినీనటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్ పర్యటన సందర్భంగా శనివారం రాత్రి జరిగిన తొక్కిసలాటలో మృతుల సంఖ్య 40కి పెరిగింది. కరూర్ ప్రభుత్వాస్పత్రి అత్యవసర చికిత్సా విభాగంలో చికిత్స పొందుతున్న కవిన్(31) ఆదివారం మధ్యాహ్నం మృతిచెందినట్లు అధికారులు ప్రకటించారు. మరో 50మంది వరకూ క్షతగాత్రులు చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఈ దుర్ఘటనలో మృతుల కుటుంబాలను కలుసుకుని ఓదార్చేందుకు, గాయపడినవారిని పరామర్శించేందుకు అనుమతించాలంటూ పోలీసులను విజయ్ కోరారు. ఈ ఘటన సమాచారం తెలియగానే సీఎం స్టాలిన్ శనివారం రాత్రి 11 గంటలకు సచివాలయానికి వెళ్లి అధికారులతో సమీక్షించారు. ఆదివారం వేకువజాము కరూర్ ప్రభుత్వాస్పత్రికి చేరుకున్నారు. పోస్టుమార్టం విభాగం వద్ద మృతులకు నివాళులర్పించారు. బాధిత కుటుంబాలను ఓదార్చారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను సీఎం పరామర్శించారు. కాగా, మృతులకు నివాళులర్పిస్తూ కరూర్‌లో వ్యాపారులు ఆదివారం స్వచ్ఛందంగా బంద్ పాటించారు.

**నివేదిక కోరిన అమిత్‌షా**

కరూర్ దుర్ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా దీనికి సంబంధించిన సమగ్ర నివేదిక సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఉత్తర్వు జారీ చేశారు. సభ కోసం స్థలం ఎంపిక, పోలీసులు కల్పించిన భద్రతా ఏర్పాట్లు, టీవీకే పార్టీకి విధించిన నిబంధనలు, తొక్కిసలాట జరగటానికి గల కారణాలు తదివివరాలతో సమగ్రమైన నివేదికను పంపాలని గవర్నర్ ఆర్ఎన్ రవి కూడా ప్రభుత్వాన్ని ఆదేశించారు.

**ఎలా ఓదార్చాలో తెలియడం లేదు: విజయ్**

కరూర్ పర్యటన సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో మృతి చెందినవారి కుటుంబ సభ్యులకు రూ.20లక్షలు, గాయపడినవారికి రూ.2లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు విజయ్ ప్రకటించారు. ఈ ప్రమాదం తనకు తీవ్ర దిగ్భ్రాంతిని, మనోవేదనను కలిగించిందని పేర్కొన్నారు. ఆత్మీయులను కోల్పోయి బాధపడుతున్నవారిని తలచుకుని తీవ్రంగా ఆవేదన చెందుతున్నానని, వారిని ఎలా ఓదార్చాలో తెలియక కన్నీటి పర్యంతమవుతున్నానని తెలిపారు. ఈ దుర్ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి ప్రకటించిన ప్రధాని మోదీ.. బాధిత కుటుంబాలకు రూ.2లక్షల చొప్పున, క్షతగాత్రులకు రూ.50 వేలు చొప్పున సాయం అందించనున్నట్లు ప్రకటించారు. ఇక తమిళనాడు కాంగ్రెస్ పార్టీ కూడా మృతుల కుటుంబీకులకు, క్షతగాత్రులకు కలిపి మొత్తం రూ.కోటి సాయం ప్రకటించింది.

**రాజకీయాలు వద్దు: సీఎం స్టాలిన్**

కరూర్ దుర్ఘటనపై రాజకీయపరమైన వ్యాఖ్యలు చేయదలచుకోలేదని, బాధితులను కాపాడటం, మృతుల కుటుంబాలను ఓదార్చి, వారిని అన్ని విధాలా ఆదుకోవడమే తన కర్తవ్యంగా భావిస్తున్నానని సీఎం స్టాలిన్ అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదనే విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా చెన్నై నీలాంగరైలోని టీవీకే నేత విజయ్ నివాసగృహాన్ని ఆదివారం ఉదయం డీఎంకే విద్యార్థి విభాగం కార్యకర్తలు ముట్టడించేందుకు ప్రయత్నించారు. ఈ సందర్భంగా 50మంది కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. కాగా, కరూర్‌లో పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోలేదని, తగిన భద్రత కల్పించలేదని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి ఆరోపించారు.

**సీబీఐ విచారణకు ఆదేశించండి: టీవీకే పిటిషన్**

కరూర్ దుర్ఘటనపై సీబీఐ విచారణకు ఆదేశించాలని టీవీకే కోరింది. చెన్నైలోని హైకోర్టు మదురై డివిజన్ బెంచ్ న్యాయమూర్తి జస్టిస్ దండపాణి నివాసగృహానికి వెళ్లిన ఆ పార్టీ డిప్యూటీ కార్యదర్శి నిర్మల్‌కుమార్ ఈ మేరకు పిటిషన్ దాఖలు చేశారు. విజయ్ పర్యటన సందర్భంగా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకున్నాయని, పోలీసులు తగినంత భద్రత కల్పించలేదని అందులో ఆరోపించారు. ఆ పిటిషన్‌ను పరిశీలించిన న్యాయమూర్తి.. సోమవారం మధ్యాహ్నం హైకోర్టు మదురై డివిజన్ బెంచ్‌లో విచారణ జరిపేందుకు అంగీకరించారని నిర్మల్‌కుమార్ తెలిపారు.

## నా పార్టీ టాప్‌లో లేదా కింద ఉంటుంది

పాట్నా

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తన పార్టీ టాప్‌లో లేదా అట్టడుగున ఉంటుందని జన్ సూరజ్ పార్టీ చీఫ్ ప్రశాంత్ కిషోర్ తెలిపారు. జేడీ(యూ) 25 కంటే తక్కువ సీట్లు గెలుచుకుంటుందని, బీజేపీ కూడా ఓడిపోతుందని జోస్యం చెప్పారు. ప్రతిపక్ష కూటమి మూడో స్థానానికి పరిమితమవుతుందని అంచనా వేశారు. తన పార్టీ జన్ సూరజ్ 243 సీట్లలో పోటీ చేస్తుందని ప్రశాంత్ కిషోర్ తెలిపారు. అయితే ఎవరితోనూ పొత్తులు పెట్టుకోదని స్పష్టం చేశారు. తన పార్టీ అగ్రస్థానంలో లేదా దిగువన ఉంటుందని అన్నారు. కాగా, బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలా వద్దా అన్నది నాలుగు లేదా ఐదు రోజుల్లో తాను నిర్ణయిస్తానని ఎన్నికల వ్యూహకర్తగా, సలహాదారుగా పనిచేసి రాజకీయ నేతగా మారిన ప్రశాంత్ కిషోర్ తెలిపారు. అయితే తన కుటుంబంలో ఎవరూ ఎన్నికల్లో పోటీ చేయబోరని స్పష్టం చేశారు. మరోవైపు సీఎం నితీశ్ కుమార్ ప్రభుత్వంపై ప్రశాంత్ కిషోర్ మండిపడ్డారు. జేడీ(యూ) నేత, బీహార్ మంత్రి అశోక్ చౌదరికి పరువు నష్టం నోటీసు పంపుతానని తెలిపారు. రూ. 200 కోట్ల అవినీతికి ఆయన పాల్పడినట్లు ఆరోపించారు. కోట్ల విలువైన ఆ భూమిని తన పీఏ పేరుతో ఆయన ఎందుకు కొన్నారు? అని ప్రశ్నించారు. త్వరలోనే నలుగురు లేదా ఐదుగురు ప్రముఖ నేతల గుట్టు బయటపెడతానని ఆయన అన్నారు.

## 470 మంది పరిశీలకులు

న్యూఢిల్లీ

బీహార్ అసెంబ్లీ ఎన్నికలు మరో ఏడు అసెంబ్లీ ఉప ఎన్నికలకు జనరల్, పోలీస్, ఎక్స్‌పెండిచర్ పరిశీలకులుగా 470 మంది అధికారులను కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదివారంనాడు నియమించింది. ఎన్నికలు సజావుగా, నిషాక్షికంగా నిర్వహించేలా అధికారులు తమ బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపింది. 470 మంది అధికారుల్లో 320 మంది ఐఏఎస్‌లు, 60 మంది ఐపీఎస్‌లు, 90 మంది ఐఆర్ఎస్, ఐఆర్ఏఎస్, ఐసీఏఎస్ సర్వీసులకు చెందిన వారు ఉన్నారు. ఎన్నికల పరిశీలకులు బీహార్‌లోని నియోజకవర్గాలతో పాటు బుద్గాం, నగ్రోటా (జమ్మూ అండ్ కశ్మీర్), అంతా (రాజస్థాన్) ఘాట్‌సిలా (జారా?ండ్), జూబ్లీహిల్స్ (తెలంగాణ), తరన్ తారన్ (పంజాబ్), డంపా (జార?ండ్), నువాపడా (ఒడిశా)లో మోహరిస్తారు. రాజ్యాంగ నిర్దేశించిన ప్రకారం ఎన్నికలు స్వేచ్ఛగా, సజావుగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్‌కు పరిశీలకులు సహకరిస్తారని, ఎప్పటికిప్పుడు కమిషన్‌కు రిపోర్ట్ చేస్తుంటారని ఎలక్షన్ కమిషన్ ఒక ప్రకటనలో తెలిపింది. అడ్మినిస్ట్రేటివ్ సర్వీసులలో తమకున్న సీనియారిటీ, సుదీర్ఘ అనుభవంతో ఎన్నికల సజావుగా జరిగేందుకు వీరంతా ఈసీకి సహకరిస్తారని, అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని పరిశీలించేందుకు ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్లను నియమించామని పేర్కొంది.

## మావోయిస్టులతో కాల్పుల విరమణ ప్రసక్తే లేదు

ఆయుధాలు వదిలేసి చర్చలకు వచ్చే విషయంలో మావోయిస్టుల్లో భిన్నాభిప్రాయాలు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఈ వ్యవహారంపై కీలక వ్యాఖ్యలు చేశారు. మావోయిస్టుల కాల్పుల విరమణ ప్రతిపాదనను తిరస్కరిస్తున్నట్లు ప్రకటించారు. ఆయుధాలు వదిలేసి లొంగిపోయేందుకు ముందుకు వస్తే స్వాగతిస్తామన్నారు. భద్రతాదళాలు వారిపై ఒక్క బుల్లెట్ కూడా ప్రయోగించబోవని హామీ ఇచ్చారు. దిల్లీలో 'నక్సల్ రహిత భారత్'పై నిర్వహించిన సెమినార్ ముగింపు సమావేశంలో ఆయన ఈమేరకు ప్రసంగించారు. "గందరగోళం సృష్టించేందుకే మావోయిస్టుల నుంచి ఇటీవల ఓ లేఖ బయటకు వచ్చింది. ఇప్పటివరకు జరిగింది పొరపాటు అని, కాల్పుల విరమణ ప్రకటించాలని, తాము లొంగిపోవాలనుకుంటున్నామని అందులో పేర్కొన్నారు. ఒకవేళ మావోయిస్టులు లొంగిపోవాలనుకుంటే.. కాల్పుల విరమణ అవసరం లేదు. ఆయుధాలను వీడి ముందుకు రండి. ఒక్క బుల్లెట్ కూడా పేలదు. రెడ్‌కార్పెట్‌తో స్వాగతం పలుకుతాం. పునరావాసం కల్పిస్తాం" అని అమిత్ షా (%హూఎఛ్ వాష్ట్రుష్ట్ర%) తెలిపారు. అభివృద్ధి లేకపోవడమే మావోయిస్టు హింసకు దారితీసిందనే వామపక్షాల వాదనలను తోసిపుచ్చారు. ఈ హింస కారణంగానే దేశంలోని అనేక ప్రాంతాలు దశాబ్దాల తరబడి అభివృద్ధికి దూరంగా ఉండిపోయాయన్నారు.

**మావోయిస్టుల్లో తీవ్ర విభేదాలు!**

"దేశంలో నక్సలిజం సమస్య ఎందుకు తలెత్తింది? వారికి సైద్ధాంతిక, ఆర్థిక, చట్టపరమైన మద్దతును ఎవరు అందిస్తున్నారు? వీటన్నింటినీ అర్థం చేసుకోనంత వరకు.. నక్సలిజంపై పోరాటం ముగియదు. మావోయిస్టుల హింసపై మౌనం వహించిన వామపక్ష పార్టీలు.. 'ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్'ను ప్రారంభించినప్పుడు మాత్రం మానవ హక్కుల గురించి మాట్లాడటం ప్రారంభించాయి. మావోయిస్టులను ఆ పార్టీలు ఎందుకు రక్షించాలి? గిరిజన బాధితుల హక్కులను కాపాడేందుకు నక్సల్ సానుభూతిపరులు ఎందుకు ముందుకు రారు?" అని అమిత్ షా ప్రశ్నించారు. వచ్చే ఏడాది మార్చి 31 నాటికి నక్సలిజాన్ని తుదముట్టిస్తామని పునరుద్ఘాటించారు.

అమెరికాకు వెళ్లాలా?

## భారీగా తగ్గిన విద్యార్థి, పర్యాటక వీసా ప్రయాణాలు

**ఈ ఆగస్టులో ఏకంగా 14.8 శాతం తగ్గుదల నమోదు**

**జనవరి%-%ఆగస్టులో 26 శాతం తగ్గిన స్టూడెంట్ వీసాలు**

**ఈ ఆర్థిక సంవత్సరంలో తగ్గనున్న భారతీయుల సంఖ్య?**



అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టాక.. 'డాలర్ డ్రీమ్స్'కి బ్రేకులు పడటం మొదలయ్యాయి. కొత్తగా పెట్టిన హెచ్%-%1బీ వీసా 'లక్ష డాలర్ల' నిబంధన.. పెద్ద స్పీడ్ బ్రేకర్ అంటున్నారు నిపుణులు. ఇప్పటికే అమెరికాకు వెళ్లే భారతీయుల సంఖ్య ఈ ఏడాది గణనీయంగా తగ్గింది. 2024 మొదటి 8 నెలలతో పోలిస్తే.. 2025లో ఆగస్టు వరకు అమెరికా వెళ్లిన వారి సంఖ్య 4.3 శాతం తగ్గింది. ప్రత్యేకించి ఆగస్టులో ఇది ఏకంగా 14.8 శాతం తగ్గింది. గతంతో పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తంగా ఈ సంఖ్య భారీగా తగ్గే అవకాశం ఉంది. అమెరికా అంతర్జాతీయ వాణిజ్య విభాగం (యూఎస్ ఐటీఏ) గణాంకాల ప్రకారం.. ఈ ఏడాది మొదటి 8 నెలల్లో... విద్యార్థి వీసాపై అమెరికా వెళ్లిన భారతీయులు 1,77,435. గతేడాది ఇదే సమయంతో పోలిస్తే ఇది 26.1 శాతం తక్కువ. ఇక పర్యాటక వీసాల మీద వెళ్లినవారు 9.98 లక్షలు. గతేడాది మొదటి 8 నెలలతో పోలిస్తే ఇది 2.7 శాతం తక్కువ.

**ఏయే వీసా మీద ఎంతమంది?**

ప్రత్యేకించి విద్యార్థి వీసా మీద అమెరికా వెళ్లే వారి సంఖ్య.. 2024 ఆగస్టుతో పోలిస్తే ఈ ఏడాది ఆగస్టులో 44.5 శాతం తగ్గిపోయింది. పర్యాటక, విద్యార్థి వీసాలపై వెళ్లినవాళ్లు తగ్గడంతో మొత్తం సంఖ్యలోనూ భారీ తగ్గుదల నమోదయింది.

**యూకే తరవాత మనమే**

యూఎస్ ఐటీఏ గణాంకాల ప్రకారం.. గత రెండేళ్లలో ఆగస్టు నెలలో అమెరికాకు వచ్చిన విదేశీ విద్యార్థుల సంఖ్యతో పోలిస్తే.. ఈ ఏడాది ఆగస్టులో వీరి సంఖ్య భారీగా తగ్గిపోయింది. 2025లో ఆగస్టు వరకు చూస్తే.. యూకే తరవాత అమెరికాను అత్యధికంగా సందర్శించింది భారతీయులే. ఈ ఏడాది మొదటి 8 నెలల్లోమొత్తం 14.87 లక్షల మంది అమెరికాకు వెళ్లారు. 2024 జనవరి %-% ఆగస్టుతో పోలిస్తే ఇది 4.3 శాతం తక్కువ.

**ఈ ఏడాది తగ్గుతుందా?**

భారత ప్రభుత్వ బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్ గణాంకాల ప్రకారం.. అమెరికాకు వెళ్తున్న భారతీయుల సంఖ్య 2022 నుంచి భారీగా పెరుగుతోంది. కానీ, ఈ ఏడాది గణనీయంగా తగ్గే అవకాశాలున్నాయి. అమెరికా ఆర్థిక సంవత్సరం అక్టోబరు 1న ప్రారంభమై సెప్టెంబరు 30న ముగుస్తుంది. ఈ ఆర్థిక సంవత్సరం 11 నెలల్లో యూఎస్ వెళ్లిన మొత్తం భారతీయులు సుమారు 19.4 లక్షలు. గతేడాది సెప్టెంబర్‌లో 1.81 లక్షల మంది వెళ్లారు. ఈసారి సెప్టెంబరులో ఈ సంఖ్య భారీగా తగ్గే అవకాశం ఉంది. కాబట్టి మొత్తం సంఖ్య 21 లక్షలు దాటకపోవచ్చునని విశ్లేషకులు భావిస్తున్నారు.

## మన వ్యవస్థలోనే ఏదో లోపముంది

**ఇంటర్నెట్ డెస్క్:** కరూర్‌లో సినీనటుడు, టీవీకే పార్టీ వ్యవస్థాపకుడు విజయ్ ర్యాలీలో జరిగిన తొక్కిసలాట లో 39మంది ప్రాణాలు కోల్పోవడంపై కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ విచారం వ్యక్తం చేశారు. దేశంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న ఇటువంటి ఘటనలు మన వ్యవస్థలో ఉన్న లోపాలను ఎత్తి చూపుతున్నాయన్నారు. ఇటీవల బెంగళూరులో జరిగిన తొక్కిసలాటలో అమాయకులు ప్రాణాలు కోల్పోవడాన్ని గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమవ్వాలని అన్నారు. ప్రముఖులు నిర్వహించే అన్ని రకాల కార్యక్రమాలకు కఠిన నియమాలను, భద్రతా ప్రోటోకాల్‌లను రూపొందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. మన దేశంలో జనసమూహ నిర్వహణను అమలు చేయడంలోనే ఏదో తప్పు జరుగుతోందని..అందువల్లే ప్రతి ఏడాది ఏదో ఒక ప్రాంతంలో ఇటువంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. సాధారణ ప్రజల భద్రత, ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని.. జాతీయ స్థాయిలో ఇటువంటి సభలు, సమావేశాల ఏర్పాటుకు కఠిన నిబంధనలు రూపొందించాలని కోరారు. తమిళనాడు కరూర్‌లో విజయ్ ప్రచార ర్యాలీలో ఈ తొక్కిసలాట ఘటన చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఇక్కడ జరిగిన తొక్కిసలాటలో 40 మంది మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలో విజయ్ ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ.20లక్షలు, గాయపడిన వారికి రూ.2లక్షలు చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మృతుల కుటుంబాలకు రూ.10లక్షలు, గాయపడినవారికి రూ.లక్ష పరిహారం అందిస్తామని తమిళనాడు సీఎం స్టాలిన్ పేర్కొన్నారు.

# చెరువులను చెరబడితే తాట తీస్తాం

-మొదటిపేజీ తరువాయి

ఆరు చెరువుల పునరుద్ధరణ కార్యక్రమంలో బతుకమ్మకుంట ప్రధానమైనది. ఐదు ఎకరాల విస్తీర్ణంలో తీర్చిదిద్దిన ఈ తటాకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం పునః ప్రారంభించారు. స్థానిక నేతలతో కలిసి గంగమ్మకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా 'హైడ్రా' పాటను ఆవిష్కరించి అక్కడే ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. అంతకుముందు స్థానిక భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ రాజకీయాలకు అతీతంగా మాట్లాడుతున్నానంటూ.. సీఎం చేపట్టిన కార్యక్రమాన్ని ప్రశంసించారు. హైడ్రా వల్ల హైదరాబాద్‌కు మేలు జరుగుతోందని కితాబిచ్చారు. 'నా నియోజకవర్గం పరిధిలో మూసీ నది అభివృద్ధికి సహకరిస్తా. ఇళ్లు కోల్పోయే పేదలకు స్థానిక పోలీసు భూముల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వాలి. ఆ భూమిలోనే నియోజకవర్గానికి అవసరమైన అన్ని కార్యాలయాలను నిర్మించండి' అని కోరగా సీఎం అందుకు సరే అన్నారు. వెంటనే సర్వే చేపట్టి.. నియోజకవర్గం అభివృద్ధికి ప్రణాళిక రూపొందించాలని ఆయన యంత్రాంగాన్ని ఆదేశించారు. డిసెంబరు 9 నాటికి అవసరమైన నిధులు, అనుమతులు మంజూరు చేస్తానని చెప్పారు.

**హైదరాబాద్‌ను ప్రపంచస్థాయిలో నిలబెడదాం**

మూసీకి ఇరువైపులా ఉన్న ఎమ్మెల్యేలు ముందుకు రావాలని, మూసీని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుకుని హైదరాబాద్‌ను ప్రపంచస్థాయిలో అభివృద్ధి చేద్దామని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే కోరినట్లు బతుకమ్మకుంటకు సీనియర్ కాంగ్రెస్ నేత వి.హనుమంతరావు పేరు పెడతామన్నారు. పేదలు జాగ్రత్తగా ఉండాలని, తక్కువ ధర అంటూ చెరువులు, ప్రభుత్వ భూముల్లోని ఇళ్ల స్థలాలను కొని మోసపోవద్దని సూచించారు. గతంలో రోజంతా 2సెం.మీ. వాన పడేదని, ఇప్పుడు గంట, రెండు గంటల్లో 20సెం.మీ. నుంచి 40సెం.మీ. వానలు పడుతున్నాయన్నారు. 1908లో చోటు చేసుకున్న మూసీ మహా వరదల్లో వేల మంది చనిపోవడంతో అలాంటి పరిస్థితి రావొద్దని ఆ నాటి పాలకులు మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఆధ్వర్యంలో జంట జలాశయాలను నిర్మించారన్నారు. ఇప్పుడు తరచూ కుంభవృష్టి వానలు కురుస్తున్నాయని, ఈ నేపథ్యంలో మూసీ నదిని మరింత భద్రం చేసుకోవడంతో పాటు చెరువులు, కాలువలను సంరక్షించుకోవాలని సూచించారు. ఈ క్రమంలోనే హైడ్రాను ఏర్పాటు చేశామన్నారు. నిర్విరామంగా శ్రమిస్తూ ప్రభుత్వ లక్ష్యాలకు తగ్గట్టు పని చేస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు, అధికారులు, సిబ్బందికి ఈ సందర్భంగా సీఎం అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మంత్రి సీతక్క, గాయని కనకవ్వ స్థానికులతో కలిసి అరుణోదయ విమలక్క బతుకమ్మకుంటపై రాసిన పాట పాడారు. బతుకమ్మకుంట మళ్లీ అందుబాటులోకి రావడంతో తన పోరాటం ఫలించినట్లయిందని విమలక్క సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, ఉపమేయర్ శ్రీలతారెడ్డి, జిల్లా కలెక్టర్ హరిచందన, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.

**6 ఎస్టీపీలు ప్రారంభం..**

బతుకమ్మ కుంటను పునః ప్రారంభించడానికి ముందు వంద శాతం మురుగు నీటిని శుద్ధి చేయడమే లక్ష్యంతో అంబర్‌పేట, మరో ఐదు ప్రాంతాల్లో నిర్మించిన మురుగునీటి శుద్ధి కేంద్రాల(ఎస్టీపీ) శిలాఫలకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి అంబర్‌పేటలో ఆవిష్కరించారు. అలాగే ఓఆర్ఆర్ పరిధిలోని 39 ప్రాంతాల్లోని స్థానిక సంస్థలు, గ్రామాల పరిధిలో రోజుకు 972 మిలియన్ లీటర్ల మురుగును శుద్ధి చేసే 39 ఎస్టీపీల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

# తలమానికంగా ఫ్యూచర్ సిటీ

హైదరాబాద్

"ఎప్పుడూ న్యూయార్క్ బాగుంది.. టోక్యో, సింగపూర్ నగరాలు బాగున్నాయ్... దుబాయ్ చాలా బాగుంది అనుకోవడమేనా... 70 ఏళ్లుగా అలాంటి నగరాలుండాలని కలలు కంటున్నాం.. ఇప్పుడు మన చరిత్రను మనమే రాసుకుందాం... ప్రపంచానికే తలమానికంగా భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తాం. పదేళ్లు అధికారంలో ఉండేలా అవకాశం ఇవ్వండి. వచ్చే పదేళ్లలో విశ్వవ్యాప్తంగా పేరొందిన ఫార్చ్యూన్ 500 సంస్థలు ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా కార్యాచరణ రూపొందిస్తాం. 436 ఏళ్ల క్రితం కులీ కుతుబ్‌షా హైదరాబాద్ నగరానికి పునాదిరాయి వేస్తే మనం మన భవిష్యత్ తరాల కోసం ఫ్యూచర్ సిటీని నిర్మించుకుందాం" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ సమీపంలోని కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలో ఫ్యూచర్ సిటీ కార్యాలయం, రతన్‌టాటా గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రహదారి–1లకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్‌లతో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు.



మీర్‌ఖాన్‌పేటలో ఫ్యూచర్ సిటీ, గ్రీన్‌ఫీల్డ్ రహదారి–1ల శంకుస్థాపన శిలాఫలకాల వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. చిత్రంలో వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్‌కుమార్, మల్‌రెడ్డి రంగారెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, శ్రీధర్‌బాబు, నిర్మలా జగ్గారెడ్డి, కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, బొగ్గారపు దయానంద్ తదితరులు

**బుల్లెట్ రైళ్లు, అద్భుతమైన అనుసంధాన రహదారులు**

"భావి నగరంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సకల సౌకర్యాలుంటాయి. స్వచ్ఛమైన నీరు, నిరంతర విద్యుత్ సరఫరా, మెట్రో నగరాలను అనుసంధానించే అద్భుతమైన రహదారులు వస్తున్నాయ్. ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా చెన్నైకి బుల్లెట్‌రైలు, శంషాబాద్ నుంచి బెంగళూరుకు బుల్లెట్ రైలు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. ఇక్కడి నుంచి అమరావతికి నేరుగా ప్రత్యేకంగా రహదారి అందుబాటులోకి రానుంది. దక్షిణ భారత దేశంలో ఓడరేవు లేని రాష్ట్రం తెలంగాణ. భవిష్యత్తులో ఫ్యూచర్ సిటీ సమీపంలో డ్రైపోర్టును ఏర్పాటు చేయనున్నాం. ఇందుకోసం ఇక్కడి నుంచి మచిలీపట్నం వరకూ 12 వరుసల రహదారిని నిర్మిస్తున్నాం. ఫ్యూచర్ సిటీలో భూగర్భ కేబుళ్ల ద్వారా విద్యుత్ సరఫరా చేయనున్నాం. డిసెంబరులో నైపుణ్యాల విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించనున్నాం. ఇకపై ఫ్యూచర్ సిటీ కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు నేను, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు ఇక్కడికి వస్తాం. అభివృద్ధిలో భాగస్వాములయ్యే సంస్థల ప్రతినిధులను ఇక్కడికే రప్పిస్తాం.

**పాలకుల దూరదృష్టితోనే హైదరాబాద్ అభివృద్ధి**

హైదరాబాద్ నగరానికి 436 ఏళ్ల క్రితం కులీకుతుబ్‌షా పునాది రాయి వేసినప్పుడు చెరువులు, నదుల్లో చేపల్లా నా నగరంలో ప్రజలుండాలని భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం 226 ఏళ్ల క్రితం నిజాం నవాబు సికింద్రాబాద్ నగరాన్ని నిర్మించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను పాలించిన ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, వైఎస్ రాజశేఖరరెడ్డిల దూరదృష్టి కారణంగా హైటెక్‌సిటీ, బాహ్య వలయ రహదారి, అంతర్జాతీయ విమానాశ్రయాలు వచ్చాయి. దీంతో మనం ఫార్మా, ఐటీ రంగాల్లో వేగంగా ఎదుగుతున్నాం.

సిలికాన్ వ్యాలీలో మనదైన ముద్రవేసి ప్రపంచంతో పోటీ పడుతున్నాం. భారత్ ఫ్యూచర్ సిటీ సాకారమైతే ఇక్కడున్న వారంతా మేం గొప్ప నగరంలో ఉంటున్నామని గర్వంగా భావిస్తారు. ఇంతేకాదు.. న్యూయార్క్, టోక్యోలలో ఉంటున్నవారు ఫ్యూచర్ సిటీలో ఇల్లు కట్టుకుంటామని అంటారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో 85 ఫార్చ్యూన్ కంపెనీల కార్యకలాపాలున్నాయి. భవిష్యత్తులో 500 సంస్థల కార్యకలాపాలు కొనసాగే వాతావరణం సృష్టిస్తాం.

**తొందరపడి కోర్టులకెళ్లకండి**

ఫ్యూచర్ సిటీ నిర్మాణం కోసం భూములిచ్చిన వారిలో కొందరికి అన్యాయం జరిగిందంటున్నారు. వారికి న్యాయం చేస్తాం. తొందరపడి కోర్టులకు వెళ్లకండి. మీకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం. టీజీఐఐసీ ఎండీ, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ మీ సమస్యలు పరిష్కరిస్తారు" అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

**ప్రణాళికాబద్ధంగా నిర్మాణం: శ్రీధర్‌బాబు**

"కొత్త యుగానికి బాటలు వేసేందుకు అత్యంత ప్రణాళికాబద్ధంగా ఫ్యూచర్ సిటీని ఆవిష్కరించనున్నాం. చండీగఢ్ కంటే పదిరెట్లు బాగుండేలా నిర్మాణాలను చేపట్టనున్నాం. అన్ని వర్గాలకు ఈ భావి నగరం అనుకూలంగా ఉండనుంది. నైపుణ్య విశ్వవిద్యాలయం, స్పోర్ట్స్ సిటీ, పరిశ్రమలు, ఐటీ జోన్, స్వచ్ఛమైన నీరు, కాలుష్యరహిత ప్రాంతాలు ఇందులోని ప్రత్యేకతలు" అని మంత్రి శ్రీధర్‌బాబు వివరించారు. కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీలు బల్మూరి వెంకట్, బి.దయానంద్, రహదారుల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ మల్‌రెడ్డి రామిరెడ్డి, టీజీఐఐసీ ఛైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, కాంగ్రెస్ నేతలు తీగల కృష్ణారెడ్డి, కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, పారిజాత నరసింహారెడ్డి పలువురు ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

**రేవంత్‌కి భూములున్నందుకే ఫ్యూచర్ సిటీ కడుతున్నారంటూ కొందరు కుట్రలు..**

మనసులో కల్మషం లేకుండా సంకల్పం గొప్పగా ఉన్నందుకే ఫ్యూచర్ సిటీ కార్యాలయ శంకుస్థాపన కార్యక్రమానికి వాతావరణం సహకరించింది. ఈ చుట్టుపక్కల రేవంత్‌రెడ్డికి భూములున్నందుకే ఫ్యూచర్ సిటీ కడుతున్నారంటూ కొందరు కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారు. ఈ భావినగరాన్ని మనపిల్లలు, వారి పిల్లలు, ఆ పిల్లల పిల్లల కోసం ఆవిష్కరిస్తున్నాం.

**కులీ కుతుబ్‌షా తరహాలో రేవంత్‌రెడ్డి...: భట్టి విక్రమార్క**

"దేశ భవిష్యత్ అంతా ఇక్కడే ఉన్నట్టుగా భారత్ ఫ్యూచర్ సిటీని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించనుంది. 436 ఏళ్ల క్రితం ఆర్కిటెక్ట్ మీర్ మోహిన్ హజరత్ అప్పటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని మూసీకి దక్షిణ భాగం వైపు హైదరాబాద్ నగరానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. అప్పటి నుంచి అభివృద్ధి పథంలో దూసుకెళ్తూ సుసంపన్న నగరంగా మారింది. నాటి భాగ్యనగర నిర్మాత కులీ కుతుబ్‌షా తరహాలో రేవంత్‌రెడ్డి ఫ్యూచర్ సిటీని ఆవిష్కరించనున్నారు. ఇది ప్రపంచానికి తలమానికం కాబోతోంది. వృత్తి నిపుణులకు భావినగరం మరిన్ని అవకాశాలను సృష్టించనుంది. సీఎం ఆదేశాల మేరకు ఫ్యూచర్ సిటీలో పదెకరాల విస్తీర్ణంలో సింగరేణి కాలరీస్ గ్లోబల్ కార్యాలయాన్ని ఏడాదిలోపు అందుబాటులోకి తీసుకొస్తాం" అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు.

## నేడు నోటిఫికేషన్?

-మొదటిపేజీ తరువాయి




వార్డు సభ్యుల రిజర్వేషన్ల ఖరా రు నివేదికను సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా స్థానిక సంస్థల నిర్వహణకు ముందుకెళ్లాలంటూ ఎస్ఈసీకి 'కాన్సెంట్'చేరినట్టుగా చెబుతున్నారు. ఎస్ఈసీకి ప్రభుత్వం నుంచి బీసీ రిజర్వేషన్ల ఖరారు జీఓ, పంచాయతీరాజ్ శాఖ నుంచి స్థానిక సంస్థల్లో ఆయా స్థానాలకు రిజర్వేషన్ల ఖరారు జాబితా, రాబోయే 15 నుంచి 18 రోజుల్లో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయా లంటూ ఆదేశాలు అందినట్టుగా అధికారవర్గాల్లో చర్చసాగుతోంది. ఈ పరిస్థితుల్లో సోమవారం నోటిఫికేషన్ విడుదల చేస్తే, వెంటనే మూడురోజుల్లో అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నట్లు సమాచారం. మొదట రెండు దశల్లో (గతంలో మూడు దశల్లో) ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు పూర్తిచేసి, ఆ తర్వాత వారం, పదిరోజుల అంతరంలోనే మూడు దశల్లో (గతంలోనూ మూడు దశల్లో) గ్రామ పంచాయతీ ఎన్నికలు జరపాలని నిర్ణయించినట్టు తెలిసింది. సోమవారం ఎస్ఈసీ ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికలపై రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఆదివారం సాయంత్రం 5 గంటల వరకు పీఆర్ కమిషనరేట్ కార్యాలయంలో అన్ని జిల్లాలకు సంబంధించి మూడేసీ చొప్పున రిజర్వేషన్ల ఖరారు సైన్డ్ కాపీలు చేరాయి. వీటిని ఎన్నికల కమిషనర్‌కు పీఆర్ డైరెక్టర్ చేరవేశారు. జిల్లా పరిషత్‌ల స్థాయిలో జెడ్పీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు (సీఈఓ), మండల, గ్రామ పంచాయతీల పరిధిలోని స్థానాల రిజర్వేషన్లను జిల్లా పంచాయతీ అధికారులు (డీపీఓ)లు జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్లను ఖరారు చేసిన విషయం తెలిసిందే.

పీఆర్ డైరెక్టర్ సమర్పించిన రిజర్వేషన్ల జాబితాలపై రాత్రి పొద్దుపోయే దాకా ఎస్ఈసీ అధికారులు, సిబ్బంది జిల్లాల వారీగా అందిన రిజర్వేషన్ల సమాచారాన్ని క్రోడీకరించినట్టు తెలుస్తోంది. ఈ డేటా ఆధారంగా మండల, జిల్లా పరిషత్, గ్రామపంచాయతీ ఎన్నికల స్థానాలు, ఎన్ని దశల్లో నిర్వహణ, తదితర అంశాలపై నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. దీనికి సంబంధించి ఎస్ఈసీ అధికారులు నోట్ ఫైల్ కూడా సిద్ధం చేసినట్టు తెలిసింది. ఈ ఫైల్‌పై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సంతకం కాగానే వెంటనే సోమవారం నోటిఫికేషన్ జారీ చేయనున్నట్టు సమాచారం. అయితే 31 జిల్లాల నుంచి రిజర్వేషన్ల ఖరారుకు సంబంధించి స్కాన్డ్ కాపీలను ఎస్ఈసీ కోరడంతో...అర్ధరాత్రి దాకా ఈ పనిలో పీఆర్ అధికారులు నిమగ్నమైనట్టు సమాచారం.నోటిఫికేషన్ జారీకి ముందే ఎస్ఈసీ ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలి. దీనిపై లేదు. స్పష్టత కొరవడింది.

## ఆలమట్టి ఎత్తు పెంపును సీఎం అడ్డుకోరేం?



నాగర్‌కర్నూల్

కర్ణాటక ప్రభుత్వం ఆలమట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచేందుకు ప్రయత్నిస్తుంటే.. సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఏమీ మాట్లాడటం లేదని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. భాజపా, కాంగ్రెస్ కలిసి రాష్ట్రంలో జాయింట్ వెంచర్ ప్రభుత్వాన్ని నడుపుతున్నాయన్నారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో నిర్వహించిన జనగర్జన సభలో ఆయన మాట్లాడారు. ఆలమట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచితే రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చి.. ఒక్క గ్యారంటీని కూడా అమలు చేయలేదని, చారణా రుణమాఫీ చేశారని, ఇంకా బారణా మిగిలి ఉందని ఎద్దేవా చేశారు. "పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు 90 శాతం కేసీఆర్ హయాంలో పూర్తయింది. మిగిలిన 10 శాతాన్ని పూర్తి చేయకుండా తాత్సారం చేస్తున్నారు. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం రూ.1,350 కోట్లతో అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని మంజూరు చేస్తే.. సీఎం దాన్ని పూర్తి చేయకుండా పక్కన పెట్టేశారు. ఒక్క యూరియా బస్తా కోసం రైతులు లైన్లు కట్టాల్సిన పరిస్థితి వచ్చింది. ఆ లైన్లలో తోపులాటలు జరిగి మహిళా రైతు మృతి చెందారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట తప్పి రాష్ట్ర ప్రజలకు బాకీ పడింది. ఆ బాకీలపై ముద్రించిన బాకీ కార్డు పోస్టర్‌ను ప్రతి ఒక్కరికీ ఇస్తాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులకు దాన్ని చూపించి ప్రశ్నించండి. భాజపా, కాంగ్రెస్ కలిసి రాష్ట్రానికి నష్టం చేస్తున్నాయి. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంటిపై ఈడీ దాడులు జరిగి సంవత్సరం గడిచినా.. చర్యలు ఎందుకు తీసుకోలేదు? ఉమ్మడి రాష్ట్రాన్ని ఎంతో మంది ముఖ్యమంత్రులు పాలించారు. ఈ సీఎంలా ఎవరూ మాట్లాడలేదు. వివాహం చేసుకున్న వారికి తులం బంగారం ఇస్తానన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 8 లక్షల పెళ్లిళ్లు జరిగాయి. ఒక్కరికీ తులం బంగారం ఇవ్వలేదు. రాష్ట్రం దివాలా తీసిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మోసపోతే గోస పడతామని కేసీఆర్ ముందుగానే చెప్పారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను బొందపెట్టండి" అని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్, భాజపా కలిసి తెలంగాణను దోచుకునేందుకు వచ్చాయని, స్థానిక సంస్థల ఎన్నికల్లో వాటిని చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, పార్టీ నేతలు మర్రి జనార్దన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, జైపాల్‌యాదవ్, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, బీరం హర్షవర్ధన్‌రెడ్డి, రజిని సాయిచంద్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు, నాయకులు, భారీగా తరలి వచ్చారు.


# 1న బంగాళాఖాతంలో అల్పపీడనం

హైదరాబాద్

ఉత్తర బంగాళాఖాతం, దానికి సమీపంలోని మధ్య బంగాళాఖాతంలో అక్టోబర్ 1వ తేదీన ఒక అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ తెలిపింది. ప్రస్తుతం ఉత్తర అండమాన్ సముద్ర ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. మంగళవారం నాటికి అదే ప్రాంతంలో ఉపరితల చక్రవాత ఆవర్తనం ఏర్పడుతుందని, ఆ తర్వాత ఉత్తర, మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనంగా మారుతుందని వాతావరణ శాఖ వివరించింది. ఉత్తర, మధ్య మహారాష్ట్ర, దక్షిణ గుజరాత్, సౌరాష్ట్ర ప్రాంతంలో అల్పపీడనం కొనసాగుతోందని, మంగళవారం నాటికి ఈశాన్యం అరేబియన్ సముద్ర ప్రాంతంలో మరో అల్పపీడనంగా ఏర్పడే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. ఉపరితల ద్రోణి ఒకటి పశ్చిమ విదర్భ, దాని సమీపంలోని మధ్య మహారాష్ట్ర ప్రాంతంలోని అల్పపీడన కేంద్రం నుంచి దక్షిణ ఛత్తీస్‌గఢ్, ఉత్తర కోస్తా ఆంధ్రా నుంచి పశ్చిమ మధ్య బంగాళాఖాతం వరకు కొనసాగుతోందని, ఇది సముద్ర మట్టం నుంచి సగటున 3.1 కిలోమీటర్ల ఎత్తులో ఉందని వివరించింది. దీని ప్రభావంతో రానున్న మూడు రోజులు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ వివరించింది. కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయి.

**రెండ్రోజుల్లో ముగియనున్న నైరుతి సీజన్**

నైరుతి రుతు పవనాల సీజన్ మరో రెండు రోజుల్లో ముగియనుంది. జూన్1వ తేదీ నుంచి సెప్టెంబర్ 30 వరకున్న మధ్య కాలాన్ని నైరుతి రుతు పవనాల సీజన్‌గా పరిగణిస్తారు. ప్రస్తుతం నైరుతి రుతు పవనాల ఉపసంహరణ ప్రక్రియ వేగంగా సాగుతోంది. ఇప్పటికే పలు ఉత్తరాది రాష్ట్రాల నుంచి నైరుతి రుతు పవనాల ఉపసంహరణ పూర్తి కాగా, వచ్చేనెల రెండో వారం చివరి నాటికి భారత భూభాగం నుంచి పూర్తిగా తిరోగమిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఈసారి నైరుతి రుతు పవనాల సీజన్‌లో వర్షాలు సమృద్ధిగా కురిశాయి. తొలి అర్ధభాగం తీవ్ర వర్షాభావ పరిస్థితులు నమోదైనా, ఆ తర్వాత రుతు పవనాల కదలికలు అత్యంత చురుగ్గా ఉండడంతో వానలు జోరందుకున్నాయి. నైరుతి సీజన్‌లో రాష్ట్రంలో సగటున 74.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, ఇప్పటికే 98.48 సెంటీమీటర్ల వర్షం కురిసింది. సాధారణ వర్షపాతం కంటే దాదాపు 35 శాతం అధిక వర్షపాతం నమోదైంది. మరో రెండు రోజుల్లో రాష్ట్రంలో కురిసే వర్షాలతో సీజన్ వర్షపాతం 100 సెంటీమీటర్లు దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ సీజన్‌లో రాష్ట్రంలోని ఏడు జిల్లాల్లో అత్యధిక వర్షపాతం నమోదు కాగా, 18 జిల్లాల్లో అధిక వర్షపాతం, ఏడు జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. మండలాల వారీగా పరిశీలిస్తే... 147 మండలాల్లో అత్యధిక వర్షపాతం, 291 మండలాల్లో అధిక వర్షపాతం, 181 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. 2 మండలాల్లో లోటు వర్షపాతం ఉన్నట్టు వాతావరణ శాఖ వెల్లడించింది.




# ధన పిశాచి వచ్చేస్తుంది..
## సుధీర్ బాబు జటాధర నుంచి సోనాక్షి సిన్హా లుక్ వైరల్

హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా చేసే యాక్టర్లలో ఒకరు టాలీవుడ్ నటుడు సుధీర్ బాబు ఈ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తోన్న సూపర్ న్యాచురల్ థ్రిల్లర్ జటాధర వెంకట్ కల్యాణ్ కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ నవంబర్ 7న తెలుగు, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. కాగా మేకర్స్ తాజాగా ఈ మూవీ సాంగ్ అప్‌డేట్ అందించారు. ఈ విజయదశమి అక్టోబర్ 1 ధన పిశాచి వస్తుంది. చెడు నయా అవతారాన్ని చూసేందుకు రెడీగా ఉండండి.. అంటూ మేకర్స్ సోనాక్షి సిన్హా పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్ చూస్తుంటే ఇందులో సోనాక్షి సిన్హా డబ్బు పిచ్చి ఉన్న వ్యక్తి పాత్రలో కనిపించబోతున్నట్టు తెలుస్తోంది. మొత్తానికి తాజా లుక్‌తో సినిమాపై హైప్ అమాంతం పెంచేస్తున్నారు మేకర్స్. ఇటీవలే ఈ మూవీ నుంచి సోల్ ఆఫ్ జటాధర ట్రాక్ ప్రోమోను విడుదల చేయగా.. ఓం నమ : శివాయ్ అంటూ సాగుతున్న ప్రోమో గూస్‌బంప్స్ తెప్పిస్తోంది. ఇప్పటికే లాంచ్ చేసిన పోస్టర్లలో ఓ వైపు శివుడు మరోవైపు చేతిలో త్రిశూలాన్ని పట్టుకున్న సుధీర్‌బాబు, ఇంకోవైపు ఉగ్రరూపంలో కనిపిస్తున్న సోనాక్షి సిన్హా లుక్స్ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. ఈ మూవీలో బాలీవుడ్ భామ సోనాక్షి సిన్హా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. శిల్పా శిరోద్కర్ కీలక పాత్రలో నటిస్తోంది.

# ఫ్యామిలీతో కలిసుండట్లే.. సెపరేట్‌గా జీవిస్తున్నా..



మెగా హీరో వరుణ్ తేజ్– లావణ్య త్రిపాఠి ఈ మధ్యే పేరెంట్స్‌గా ప్రమోషన్ పొందారు. ఈ జంటకు మగపిల్లాడు జన్మించాడు. అత్తగా ప్రమోషన్ పొందడంతో నిహారిక ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నిహారిక అత్తగా ఫుల్ బిజీ అయ్యానంటోంది. ఆమె మాట్లాడుతూ.. మా అన్నకు కొడుకు పుట్టినప్పటినుంచి నాకెవరూ పనులు చెప్పడం లేదు.
సెపరేట్‌గా ఉంటున్నా..
ఎందుకంటే నేనెప్పుడూ వాడిని ఎత్తుకునే ఉంటున్నాను. లేకపోతే నీళ్లు తీసుకురాపో, ఆ పని చేయు అంటూ ఏదో ఒకటి చెప్తూనే ఉంటారు. వాడు పెద్దయ్యాక యాక్టర్ అవుతానంటే మాత్రం కచ్చితంగా నా బ్యానర్‌లోనే సినిమా తీస్తాను. ప్రస్తుతం నేను సెపరేట్‌గా ఉంటున్నాను. అలా అని కుటుంబానికి దూరంగా ఉండను. రెండురోజులకోసారైనా కచ్చితంగా ఇంట్లోవాళ్లందరినీ కలుస్తాను. ఎందుకంటే వీళ్లే నా జీవితం. హీరోయిన్‌గా సినిమా చేస్తా కుటుంబసభ్యుల ముందుకు వెళ్లానంటే నా ఒత్తిడినంతా మర్చిపోతాను. నా మొదటి సినిమా 'ఒక మనసు'లో నేనంత బాగా నటించలేదు. ఆ మూవీ కోసం నేను చాలా కష్టపడ్డాను. కానీ, అప్పుడు నాకు 20 ఏళ్లే! హీరోయిన్‌గా ఏదైనా మంచి సినిమా ఆఫర్ వస్తే చేయాలనుకుంటున్నాను. ఈ మధ్య వచ్చినవాటిలో మిరాయ్ మూవీ నచ్చింది. ఇటీవలే పుస్తకాలు చదవడం కూడా మొదలుపెట్టాను అని నిహారిక చెప్పుకొచ్చింది.

# పవర్ స్టార్ మానియా ..
## రెండు రోజుల్లో వంద కోట్ల కలెక్షన్స్ రాబట్టిన ఓజీ



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ లేటెస్ట్ గ్యాంగ్‌స్టర్ డ్రామా బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. భారీ అంచనాల నడుమ రిలీజ్ అయిన ఈ సినిమా, తొలి రోజు నుంచే పవర్‌ఫుల్ కలెక్షన్లతో దూసుకెళ్తోంది. అభిమానులు ఎంతగానో ఎదురుచూసిన ఈ చిత్రానికి అనూహ్యమైన స్పందన లభిస్తోంది. ఫస్ట్ డే ప్రీమియర్స్‌తో కలిపి %ా+% సినిమా వరల్డ్‌వైడ్ ?154 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ నమోదు చేయడం పవన్ కెరీర్‌లోనే సరికొత్త రికార్డుగా నిలిచింది. బిగ్గెస్ట్ ఓపెనింగ్ డే గ్రాస్ కలెక్షన్స్‌లో పవన్‌కి ఇదే అత్యధికం. రెండు రోజుల ఇండియా కలెక్షన్స్ చూస్తే.. ప్రీమియర్స్ కలెక్షన్: ?21 కోట్లు, ఫస్ట్ డే (గురువారం): ?63.75 కోట్లు, సెకండ్ డే (శుక్రవారం): ?19.25 కోట్లు మొత్తంగా 2 రోజుల్లో ఇండియాలో నెట్ కలెక్షన్లు: ?104 కోట్లు.ఈ ఫీటుతో పవన్ తన కెరీర్‌లోనే వేగంగా ?100 కోట్ల క్లబ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన హీరోగా నిలిచారు. పవన్ కల్యాణ్ క్రేజ్ దేశాన్ని దాటి విదేశాల్లోనూ స్పష్టంగా కనిపిస్తోంది. ఓవర్సీస్ బాక్సాఫీస్ వద్ద %ా+% తొలి రోజు నుంచే 4 మిలియన్ డాలర్ల మార్క్ అందుకొని, రెండో రోజు 4.2 మిలియన్ డాలర్స్ దాటి దూసుకెళ్తోంది. త్వరలోనే 5 మిలియన్ మార్క్ చేరే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. డైరెక్టర్ సుజీత్ పవన్ ఫ్యాన్స్‌కు కావాల్సినటువంటి స్టైల్, యాక్షన్, ఎమోషన్ అన్నీ సమతుల్యంగా మిళితం చేశారు. పవన్ యాక్టింగ్, ఆయన గంభీరత, స్టైల్ స్క్రీన్ మీద చూసి చప్పట్లు కొట్టించేలా ఉన్నాయి. పవర్‌ఫుల్ డైలాగ్స్, ఎలివేషన్స్‌కు ఎస్.ఎస్. తమన్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాటలు గూస్‌బంప్స్ తెప్పించాయి. పవన్ సరసన ప్రియాంక మోహన్ కథానాయికగా నటించగా, విలన్ పాత్రలో ఇమ్రాన్ హష్మీ నటించి మెప్పించారు. ప్రకాష్ రాజ్, అర్జున్ దాస్, శ్రియా రెడ్డి, హరీష్ ఉత్తమన్ ముఖ్య పాత్రల్లో నటించారు.ఈ రికార్డ్ పట్ల సోషల్ మీడియాలో ఫ్యాన్స్ తెగ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. "ఇది మాస్ రాంపేజ్%ొ% రికార్డుల మోత" అంటూ కామెంట్స్ చేస్తున్నారు. "ఇదే పవన్ మ్యానియా అంటూ రచ్చ చేస్తున్నారు.



# 'స్పిరిట్' వైరల్.. ప్రభాస్ తండ్రిగా 'స్టార్ హీరో'!

హీరో ప్రభాస్ డైరెక్టర్ సందీప్‌రెడ్డి వంగా కాంబినేషన్‌లో వస్తున్న భారీ చిత్రం 'స్పిరిట్'... ఈ ప్రాజెక్ట్ గురించి ప్రకటన వచ్చిన సమయం నుంచి ఎలాంటి వార్త వచ్చినా సరే క్షణాల్లోనే వైరల్ అయిపోతుంది. అయితే, తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఒక వార్త సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతుంది. ఈ మూవీలో ప్రభాస్ తండ్రిగా మెగా హీరో నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాలో త్రిప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెలిసిందే. సోషల్ మీడియాలో వస్తున్న తాజా నివేదికల ప్రకారం.. స్పిరిట్ చిత్రంలో మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్నారని తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ షూటింగ్ కోసం ఇప్పటికే ఆయన డేట్స్ ఇచ్చారని, ఈ సినిమాలో ప్రభాస్ తండ్రిగా ఆయన కనిపిస్తారని సమాచారం. ఇందులో ఆయన పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంటుందని టాక్. సందీప్‌రెడ్డి యానిమల్ సినిమాలో కూడా తండ్రి పాత్రకు చాలా ఎక్కువ ప్రాధాన్యతే ఉంటుంది. ఇదే క్రమంలోనే స్పిరిట్ మూవీలో ప్రభాస్ ఫాదర్ పాత్రకు కూడా ఎక్కువ స్పేస్ ఉంటుందని ఇండస్ట్రీలో ప్రచారం ఉంది. సందీప్ రెడ్డికి ఇష్టమైన నటుడు చిరంజీవి ఆయనతో ఒక ఫుల్ లెన్త్ సినిమా ఛాన్స్ వస్తే చేయాలని ఉందని కూడా చెప్పారు. ఇంతలో ఇలా స్పిరిట్‌లో చిరు భాగమైతే ఆయన సంతోషానికి హద్దులు ఉండవని చెప్పవచ్చు. సందీప్ ఆఫీస్‌తో పాటు తన ఇంట్లో కూడా చిరు ఫోటో ఉంటుంది. అంతలా మెగాస్టార్‌ను సందీప్‌రెడ్డి ఇష్టపడుతాడు. చిరంజీవి కూడా సందీప్, ప్రభాస్ ఇద్దరినీ చాలా ఇష్టపడుతారు. ఈ కాంబినేషన్ సెల్యులాయిడ్‌పై స్థిరపడితే.. ఇంకేముంది బాక్సాఫీస్ కలెక్షన్స్ మోత మోగాల్సిందే.. ఈ కాంబినేషన్ సినిమా వ్యాపారం పరంగా కూడా పాన్ ఇండియా రేంజ్‌లో చాలామందిని ఆకర్షిస్తుంది. అదనంగా, ఈ చిత్రంలో ప్రభాస్, సంజయ్ దత్ అన్నదమ్ములుగా కనిపిస్తారని ప్రచారం కూడా జరుగుతోంది. వారిద్దరూ ఇప్పటికే రాజా సాబ్ కోసం పనిచేస్తున్నారు. ఇప్పుడు, అందరి మనస్సులో వచ్చే పెద్ద ప్రశ్న ఏమిటంటే, చిరంజీవి ఈ చిత్రంలో భాగం కావడానికి ఖచ్చితంగా అంగీకరిస్తారా? ఇదే సందేహం చాలామందిలో ఉంది. నిజమే అయితే, ఫ్యాన్స్‌కు పండగే అవుతుంది. ప్రస్తుతానికి విశ్వంభర, మన శంకర వర ప్రసాద్ సినిమాలతో చిరంజీవి బిజీగా ఉన్నారు. రామ్ చరణ్, సందీప్ కాంబినేషన్‌లో ఒక సినిమా రానుందన కూడా కొద్దిరోజులుగా ప్రచారం ఉంది. అయితే, పెద్ది సినిమా తర్వాత ఈ మూవీ ఉంటుందని టాక్.



# అనుదీప్‌తో సినిమా చేస్తున్నా.. కామెడీ చేయడం చాలా కష్టమైన పని

శ్రీవిష్ణు నటించిన అల్లూరి సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది అస్సామీ సుందరి కయాదు లోహర్ . ఈ ఏడాది ప్రదీప్ రంగనాథన్ నటించిన డ్రాగన్ మూవీతో కోలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ ముద్దుగుమ్మ జాతిరత్నాలు డైరెక్టర్ అనుదీప్‌తో సినిమా చేస్తుందట. ఈ విషయాన్ని ఓ ఇంటర్వ్యూలో షేర్ చేసుకుంది. అంతేకాదు కామెడీ చేయడం ఎంత కష్టమో చెప్పింది కయాదు లోహర్. నేను అనుదీప్ డైరెక్షన్‌లో వస్తోన్న ఓ సినిమాలో నటిస్తున్నా. ఈ మూవీ పూర్తిగా కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో సాగుతుంది. సినిమాలోని చాలా డైలాగ్స్ షూటింగ్ స్పాట్‌లో ఆలోచించి రాసినవే. ప్రతీ ఐదు నిమిషాలకోసారి వచ్చే సీన్ కొత్తగా చాలా ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుందంటూ చెప్పుకొచ్చింది కయాదు లోహర్. కామెడీ చేయడం చాలా కష్టమైన పని. ఎందుకంటే నేను అనుదీప్ సార్‌తో ఓ సినిమా చేస్తున్నా. కామెడీ చాలా కష్టమని తెలుసుకున్నా. ఎందుకో నాకు తెలియదు కానీ దానికి భాష కూడా ముఖ్యమే. మీకు భాష తెలిసినప్పుడు దాని అర్థమేంటో.. ఆ సంస్కృతి ఏంటో మీకు తెలుస్తుంది. తద్వారా కామెడీ కూడా సహజంగానే వస్తుంది. సంస్కృతితోపాటు ప్రేక్షకుల నాడి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది. నాకు నవ్వించే స్వభావం ఉందని నమ్ముతా. కానీ కామెడీ చేయాల్సి వస్తే మాత్రం అది చాలా కష్టమైన పని. అది షూటింగ్ చేసేటప్పుడు చాలా చాలా కష్టంగా ఉంటుంది. ప్రతీ పంచ్ సరిగ్గా వేయాలి.. ప్రతీ టేక్‌ను సరైన విధంగా వచ్చేలా చూసుకోవాలి. కామెడీ అనేది స్క్రిప్ట్‌పై ఆధారపడే కాకుండా స్పాట్‌లో ఆయన (అనుదీప్)చాలా డైలాగ్స్‌తో రాస్తుంటారు. నాకు ఒక డైలాగ్ ఉందంటే మళ్లీ ఐదు నిమిషాల తర్వాత మరో డైలాగ్ వస్తుంటుంది. ఈ సంభాషణలు, కామెడీ ప్రతీ సారి కొత్తగా మారుతూనే ఉంటాయి. ఒక నా భాష (అస్సామీ)లో కామెడీ చేస్తే అంత కష్టం కాదు. కానీ వేరే భాషలో చేయాలంటే చాలా కష్టం అంటూ చెప్పుకొచ్చింది కయాదు లోహర్. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతుండగా.. ఇంతకీ అనుదీప్ కయాదు లోహర్‌ను ఎలా చూపించబోతున్నాడన్నది సర్వత్రా ఆసక్తి నెలకొంది. కయాదు లోహర్ 2021లో ముగిల్‌పేట అనే కన్నడ మూవీతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత మలయాళంలో పాథోన్‌పథం నూట్టుండు సినిమాలో నటించిన ఈ బ్యూటీ అనంతరం శ్రీ విష్ణు సరసన 'అల్లూరి' చిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. మరోవైపు మరాఠీలో కూడా నటించింది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.